


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 23 జూలై 2025 | 13 పేజీలు




# వర్షాకాలం..

# వ్యాధుల కాలం..





సూర్య, కాల్వ శ్రీరాంపూర్

వర్షా కాలం అంటేనే సీజనల్ వ్యాధులు విజృంభించే కాలంగా పేరుంది.. వర్షాకాలం వచ్చిందంటే చాలు.. ఈగలు, దోమలు వ్యాప్తి చెంది మలేరియా, డెంగీ, ఇతర విష జ్వరాల బారిన పడుతుంటారు.. అంటూ వ్యాధులు శరవేగంగా వ్యాప్తి చెందుతాయి. కలుషిత నీటితో పాటు ఈగ వల్ల డయేరియా, అతిసారవంటి వ్యాధులతో ప్రజలు, చిన్నారులు ఇబ్బందులు పడుతుంటారు.

- సీజనల్ వ్యాధులతో జర పైలం..!
- ఈగలు, దోమలతో పొంచి ఉన్న ప్రమాదం.
- పరిశుభ్రత పాటిస్తేనే.. ఆరోగ్య భద్రత.
- గ్రామాల్లో అప్రమత్తం చేస్తున్న వైద్యాధికారులు.

2లో

### అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో

## జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలి

- సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగు లేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను (మిగతా 2లో)



### మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై

## విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

- కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం

2లో



### బడుగు బలహీన మైనార్టీల వర్గాల అభ్యున్నతే

## కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

- మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తా
- ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

8లో



# వర్షాకాలం.. వ్యాధుల కాలం..

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

**- దోమలతో మరింత జాగ్రత్త..**

దోమ కాటు వల్ల మలేరియా, డెంగి, చికెన్ గున్యా తదితర విషజ్వరాలు విజృంభిస్తాయి. ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇంటి లోపల, బయట, చుట్టుపక్కల దోమల వృద్ధిని నిరోధించే ప్రక్రియలతో దోమ కాటు నుండి తప్పించుకునేందుకు జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నారు. గ్రామాల్లో చేపట్టే యాంటీ లార్వా ఆపరేషన్లు, దోమల మందు పిచికారి, ఫాగింగ్ పై ఆధారపడకుండా ఎవరికి వారు తీసుకునే జాగ్రత్తలతో వ్యాధుల నుండి కాపాడుకోవచ్చని వైద్యులు సూచనలు చేస్తున్నారు. ఆరోగ్యం కోసం పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించడం అలవాటు చేసుకోవాలని చెబుతున్నారు.

**- నిర్లక్ష్యం చేస్తే.. ప్రాణాల మీదకే.**

వర్షాకాలంలో ఈగలు, దోమలు అత్యంత ప్రమాదకరం. ఈగలు వదిలే వ్యర్థాలు, దోమకాటు వల్ల ప్రాణాంతక వ్యాధులు వస్తాయి. కలరా, కామెర్లు, టైఫాయిడ్, విరేచనాలు తదితర రోగాల బారిన పడతారు. ప్రధానంగా బహిరంగ మలవిసర్జన, అపరిశుభ్రత తినుబండారాలు, వ్యర్థాలు పారేసిన ప్రాంతంలో ఈగలు ఎక్కువగా వృద్ధి చెందుతాయి. సాధారణంగా మాంసం విక్రేత కేంద్రాలు, మురుగునీటి కాలువలు, కళేబరాలు, హొటల్లు తదితర ప్రాంతాల్లో ఈగలతోపాటు దోమలు అభివృద్ధి చెందుతాయి.

**- వ్యాధులు.. వాటి లక్షణాలు.**

దోమలు, ఈగల వల్ల సోకే డెంగీ, టైఫాయిడు వల్ల జ్వరం, నీళ్ల విరేచనాలు, చీము బంక విరేచనాలు ఎక్కువగా ఉంటాయి. నీటి శాతం తగ్గి డి హైడ్రేషన్ కు గురవుతారు. నీళ్ల విరేచనాలు, వాంతుల తరువాత శరీరములోని నీటి శాతం తగ్గి కలరా వ్యాధి కూడా సోకుతుంది. దీంతో కాలేయానికి వాపు రావడం, రక్త కణాలు తగ్గడం, కళ్ళు పసుపుపచ్చగా మారి కామెర్లు రావడం, కడుపు నొప్పి, దాహం, నోరు పొడిబారడం, చర్మం ముడతలు తదితర లక్షణాలు సోకినవారిలో వ్యాధులు కనిపిస్తాయి.

**- దోమలు, ఈగలు నివారణ ఇలా.**

వేప నూనె, కొబ్బరి నూనెను సమానంగా కలిపి చర్మంపై రాసుకుంటే దాదాపు ఎనిమిది గంటలపాటు దోమలు, ఈగలు దరి చేరవు. యాంటీ బాక్టీరియా, యాంటి ఫంగస్, యాంటీ వైరల్, గుణాలు వేప నూనెలో ఉంటాయి. నీటినిల్వ లోను వేప నూనె కలపాలి, అందులో ఏర్పడిన లార్వా చనిపోతుంది, వేరే తదితర నూనెలను సైతం నిలువ నీటిలో చల్లి దోమల వృద్ధిని నివారించవచ్చు. మొక్కలు కుండీల్లో, నీటి గుంతలు, సంపులు, కుండలు, కాలువలు, నల్ల గుంతలు, పాత టైర్లలో వీటిలో దోమ గుడ్లు పెరుగుతాయి. నీటి నిలువ ఉండకుండా చూసుకోవాలి. పెరటిలో ఔషధ గుణాలు కలిగిన తులసి, పుదీనా, గ్రాస్ లెమన్ వంటి మొక్కలను పెంచితే దోమలు వృద్ధిని అరికట్టే అవకాశం ఉంటుంది.

**- దోమ తెరలు తప్పనిసరి.**

ప్రతి ఇంటిలో దోమ తెరలను వాడాలి, దోమ కాటు వేయకుండా నియంత్రిస్తాయి. చీకటి పడ్డాక తలుపులు, కిటికీలు తెరవకుండా ఉంటే ఇంటిలోకి రావు, కిటికీలకు, వెంటిలేటర్ లకు దోమతెరలు అమర్చుకోవాలి, పరిసర ప్రాంత నీటిని ఇంకుడు గుంతలు లోకి వెళ్లేలా చూసుకోవాలి, తాగు నీటి ట్యాంకులను తరచుగా క్లోరినేషన్ చేస్తుండాలి, పైపులైన్ లీకేజీ లను అరికట్టాలి, చెరువులు, కాలువలు, మడుల్లో గంబుజియ చేపలను వదలాలి.

**- జాగ్రత్తలతోనే వ్యాధుల దూరం.**

ప్రజలు వర్షాకాలంలో సోకే వ్యాధులను జాగ్రత్తలతోనే అరికట్టవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. వ్యాధులు పొంచి ఉండే కాలం కావడంతో కాచి చల్లార్చిన నీరు తీసుకోవాలి. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకుంటూ నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలి. వేడి ఆహారము, పానీయాలనే ఆహారంగా తీసుకోవాలి. దోమలు ఈగలు ఇతర క్రిములు వాలకుండా తినుబండారాలపై మూతలు ఉంచాలి. వాకింగ్ ద్వారా దోమలను నివారించాలి. ఇంటిని ఫినాయిల్ తో శుభ్రం చేసుకోవాలి. తినుబండారాలను రోడ్ల వెంట తినడం మానివేయాలి. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పై జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

**పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం.**

**- పూర్ణచందర్ రావు ఎంపీడీవో, కాల్వ శ్రీరాంపూర్.**



గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాం. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి పలు సూచనలు చేశాం. దోమల ఈగల మందు వారానికి ఒకసారి పిచి కారి చేయాలి.మురికి కాలువల్లో తరచు బ్లీచింగ్ పౌడర్ చల్లాలి. మంచినీటి బావుల్లో క్లోరినేషన్ చేయాలని ఆదేశాలిచ్చాం.



## మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**- కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం**

**- వన మహొత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటిన సిపి**

**సూర్య కరీంనగర్**

కొత్తపల్లి లోని సెయింట్ జార్జ్ స్కూల్ లో వన మహొత్సవ కార్యక్రమంలో కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ పాల్గొని మొక్కలు నాటినారు.మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా, షీ టీం సేవలు వాటి వినియోగం, సైబర్ నేరాలు జరిగే తీరు, ట్రాఫిక్ నియమాలు వంటి అంశాలపై కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్యక్రమంలో ప్రసంగించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణకు స్వీయ నియంత్రణ, వాటి వలన కలిగే దుష్పరిణామాలపై అవగాహనే ముఖ్యమన్నారు. కమీషనర్ తమ ప్రసంగంలో, విద్యార్థి దశలో వివిధ కారణాల వల్ల ఒత్తిడికి లోనై, చెడు స్నేహాల వలన మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మానసికంగా, శారీరకంగా తీవ్రంగా నష్టపోతారని, కొన్ని సందర్భాల్లో జీవితాలను సైతం కోల్పోతారని తెలిపారు. దీని నిర్మూలనకు విద్యార్థి దశలోనే మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. దీనితో పాటు సైబర్ నేరాలు జరుగుతున్న తీరు వాటిని అరికట్టేందుకు కనీస అవగాహన తప్పనిసరి అని తెలిపారు. అంతేకాకుండా “షీ టీం” ల సేవలు ఆపద సమయాల్లో వారి సేవల వినియోగం గురించి తెలియజేశారు. చివరగా ట్రాఫిక్ నియమాలు పై అవగాహన కల్పించారు. వాటిని పాటించడం తప్పనిసరి అని తెలిపారు.ఈ సందర్భంగా, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో భాగస్వామ్యులై, డ్రగ్ రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడతామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, అధికారులంతా ప్రతిజ్ఞ చేసారు.ఈ కార్యక్రమంలో సెయింట్ జార్జ్ స్కూల్ చైర్మన్ ఫాతిమా రెడ్డి, ఇన్స్పెక్టర్లు పుల్లయ్య, శ్రీలత, శ్రీనివాస్, నిరంజన్ రెడ్డి ఇతర అధికారులు స్కూల్ టీచర్లు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలి

***(మొదటి పేజి తరువాయి)***

ఆదేశించారు.మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కరీంనగర్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహొత్సవంలో మొక్కలు నాటడడం,మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారు.

**- సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం సరఫరా...**

ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా రేపటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు.

**- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలి...**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో



లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమోదైన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహొత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్, శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష సమావేశం నిర్వహించారు.భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రెండు రోజులకు ఒకసారి మండలాల వారీగా ఈ అంశంపై సమీక్షిస్తానని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాల తనిఖీకి బృందాలను మండల పరిధిలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ బృందంలో మండల ప్రత్యేక అధికారి, మండల విద్యాధికారి, సంబంధిత హాస్టల్ శాఖ అధికారి సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ బృందం సభ్యులు ప్రతివారం అన్ని హాస్టళ్లను తప్పక సందర్శించాలని ఆదేశించారు. అక్కడ భోజనం, వసతులు, పారిశుద్ధ్యం, హెల్త్ చెకప్ వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. కచ్చితంగా నెలకు ఒకసారి ప్రతి హాస్టల్లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపల్, అన్ని శాఖల అధికారులు వన మహొత్సవం కార్యక్రమం పై దృష్టి పెట్టాలని, క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఎఫ్ఓ బాలామణి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 23 జూలై 2025




## విద్యార్థులు చదవడం, రాయడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - చీర్లవంచలోని విద్యాలయాల్లో ఆకస్మిక తనిఖీ

**సూర్య, వేములవాడ**

పాఠశాలలోని ప్రతి విద్యార్థి చదవడం రాయడంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతీ తరగతి గదిని సందర్శించి, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మౌలిక వసతులు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. ప్రతీ తరగతి గదిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? ఎవరైనా దీర్ఘకాలికంగా పాఠశాలకు గైర్హాజరు



అవుతున్నారా అనే వివరాలను ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రతీ విద్యార్థికి సక్రమంగా చదవడం, రాయడం వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనం తప్పనిసరిగా గ్యాస్ సిలిండర్ పైన తయారు చేయాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్యాస్ సిలిండర్ ఇంకా రాక పోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో, ప్రహరీ వెంట మొక్కలు నాటించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. విద్యార్థులకు సరి పడా కంటే ఎక్కువగా అందుబాటులో ఉన్న డెస్కులను అవసరం ఉన్న ఇతర పాఠశాలలకు పంపించాలని సూచించారు.



## మహిళలు అన్నీ రంగాల్లో ఆర్థికావృద్ధితోనే దేశం ప్రగతి సాధిస్తుంది

### - పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు - మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ

### - దేశానికే ఇల్లంతకుంట మహిళల సమాఖ్య 'ఆదర్శం"

**సూర్య, ఇల్లంతకుంట**

మహిళలు అన్నీ రంగాల్లో ఇల్లంతకుంట మహిళ సమాఖ్య దేశానికే ఆదర్శంగా నిలిచిందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు. మంగళవారం మండల కేంద్రంలోని మంగళవారం ఇందిరా మహిళా శక్తి సంబురాలను నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుంచి ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య జాతీయ స్థాయిలో 'ఆత్మ నిర్భర్ సంఘటన్' అవార్డు అందుకోవడం గర్వకారణమన్నారు. ఐకేపీ ద్వారా బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలు అందిపుచ్చుకొని వ్యాపార రంగాల్లో రాణిస్తూ తెలంగాణలో ఇతర స్వశక్తి సంఘాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. మహిళా సమాఖ్య సభ్యులు వ్యాపార దృక్పథం, దక్షతను చాటుకున్నారని ఆయన ప్రశంసించారు.

**- మహిళల ఆర్థికావృద్ధితోనే దేశం ప్రగతి**

మహిళలు ఆర్థికంగా బలోపేతమైనప్పుడే దేశం ప్రగతి సాధిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వ



రులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారని, అందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారని చెప్పారు. ఆనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాల ఉనికి దెబ్బతీసేలా వ్యవహరిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళ సంఘాలను మరింత శక్తివంతం చేస్తున్నదన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని అన్నారు. గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించామని ఎమ్మెల్యే చెప్పారు.

**- ఇల్లంతకుంటలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ,**

**- నర్సక్కపేట-జవారిపేట బ్రిడ్జి ప్రారంభోత్సవం**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులకు వంట గ్యాస్ (సిలిండర్)ల పంపిణీ, నూతనంగా రేషన్ కార్డులను, మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీవో శేషాద్రి, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, తహసీల్దార్ ఎంఎ ఫారుఖ్, ఎంపిడిఓ వై. శశికళ, ఐకేపీ ఏపీఎం కట్ట వాణిశ్రీ, మాజీ ఎంపిపిలు వూట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, ప్యాక్స్ మాజీ చైర్మన్ ఐ రెడ్డి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి, మాతంగి అనిల్, డైరెక్టర్లు టీ. వీరేశం, ఆకుల సత్యం, సురేందర్ రెడ్డి, సత్యారెడ్డి, కె. నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## మద్యపానం మానసిక సమస్యలను సృష్టిస్తుంది...

### - సైకాలజిస్ట్ కె. పున్నంచందర్

**సూర్య, సిరిసిల్ల టౌన్**

మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ ప్రభుత్వ సాధారణ వైద్యశాల ఆధ్వర్యంలో మంగళవారం పద్మనగర్‌లోని కార్మికులకు ప్రముఖ సైకాలజిస్ట్ కె. పున్నం చందర్ మద్యపాన వ్యసనంపై మనో వికాస సదస్సును నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యపాన వ్యసనం మానసిక సమస్యలను సృష్టిస్తుందని, మద్యపానం దీర్ఘః కాలిక మానసిక ఒత్తిడికి గురిచేసి మెదడు,



నరాల బలహీనతలు కారణమవుతుందని అన్నారు. మద్యం ఒక్కసారిగా మానివేస్తే నిద్ర సమస్యలు, కాళ్ళు చేతులు వణుకడం, శరీరం అదుపు తప్పడం, మానసికంగా భయ భ్రాంతులు ఏర్పడి పిచ్చిగా ప్రవరిస్తారని అన్నారు. దీనివల్ల ఫిట్స్, పక్షవాతం, మెదడులో రక్తం గడ్డ కట్టుట, డిలీరియం లాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. మద్యం మానేందుకు మైండ్ కేర్ సెంటర్, ప్రభుత్వ సాధారణ వైద్యశాల యందు అధునాతన చికిత్స, అందుబాటులో ఉందని వివరించారు. చికిత్స నిమిత్తమై అత్యవసర సమయంలో 8801888805 ఈ నెంబర్ ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైండ్ కేర్ కౌన్సిలింగ్ సెంటర్ సిబ్బంది రాపెల్లి లత, బూర శ్రీమతి, కొండ ఉమ, మర మగ్గాలు వస్త్రోత్పత్తి దారుడు ఏనుగుల మనోజ్, కార్మికులు పాల్గొన్నారు.

## చంద్రంపేట పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ సంబరాలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల్లో భాగంగా మంగళవారం సిరిసిల్ల అర్బన్ చంద్రంపేట ఉన్నత పాఠశాలలో ఘనంగా ఆషాడమాస బోనాల సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ ఏ కష్టం వచ్చినా, కరువు కాటకాలు వచ్చినా, ప్రకృతి వైపరీత్యాల వల్ల అనారోగ్యాలు సంభవించినా, రక్షించమని అమ్మవారికి బోనం రూపంలో భోజనం సమర్పిస్తు వేడుకుంటామని తెలిపారు. అనాదిగా వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోవద్దని, ముందు తరాల వారికి వాటిని బహుమతిగా ఇవ్వాలని, మన సాంప్రదాయాలను నిలబెట్టుకోవాలని వెల్లడించారు. ఈ బోనాల సంబరాల వేడుకల్లో చిన్నారుల పోతరాజు వేషాలు, నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాల నుండి ప్రారంభం అయిన బోనాలు గ్రామంలో డప్పు చప్పుళ్ళ మధ్య పోత రాజుల ఆటపాటలతో గ్రామ పురవీధులుగుండ తిరుగుతూ మళ్ళీ పాఠశాలకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ కంది సుజాత రెడ్డి, గ్రామ పెద్దలు సూర దేవరాజు, పాతూరి రాజి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ పుర ప్రముకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఇన్వెస్టిట్యూట్ సెరమని

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నారాయణ పాఠశాల యందు ఇన్వెస్టిట్యూట్ సెరమని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిరిసిల్ల పట్టణ వలయాధికారి కృష్ణ, తెలంగాణ నారాయణ విద్యాసంస్థల జిఎం. గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకటరమణ రెడ్డి, కరీంనగర్ జోనల్ ఏజీఎం, అన్నమనేని చైతన్య రావు, ఆర్ఐ చీటీ సత్యం రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల నాయకత్వ ఎన్నికలలో గెలుపొందిన పలు విద్యార్థిని, విద్యార్థులచే ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించారు. అనంతరం పట్టణ సీఐ కృష్ణ మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్న దానికి పాఠశాలనే తొలిమెట్టని, విద్యార్థులు విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని భావితరాల కు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం. శాంతి కిరణ్, ఏవో పి. రాజేశం, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా మాజీ ఎంపీ జన్మదిన వేడుకలు

**సూర్య చందుర్తి**

ఉమ్మడి కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక మార్కండేయ దేవాలయ ఆవరణలో స్థానిక మాజీ ఎంపీపీ చిలక పెంటయ్య ఆధ్వర్యంలో మండల టిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వినోద్ కుమార్ ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకుంటూ ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు వారిపై ఉండాలని స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, నాయకులు సిరికొండ మల్లయ్య, మార్త గంగాధర్, లక్కర్స్ మహేష్, బత్తుల శ్రావన్ కుమార్, వంశీ, చిలుక దేవరాజం, అడ్డగట్ల శంకర్, నడిగట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.





# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

జగిత్యాల

బుధవారం 23 జూలై 2025




# మోడల్ స్కూల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని కల్లూరు గ్రామంలో మోడల్ స్కూల్‌ను కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ సందర్శించి వివిధ సమస్యలపై ఆరా తీశారు.సంబంధిత సమస్యలపై అధికారులతో మాట్లాడారు.అలాగే స్కూల్‌లో విద్యార్థిని విద్యార్థుల బాగోగులను అడిగి స్వయంగా తెలుసుకున్నారు.అనంతరం స్కూల్‌లో డిజిటల్ పాఠ్యాంశాల తీరును విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు బోధించే బోధనలను విన్నారు.పాఠశాలకు ఒక బస్ నడుస్తుందని విద్యార్థినులను వివరించిగా



ఆర్టీసి డిపో మేనేజర్‌తో పాఠశాల సమయానికి మరొక బస్ నడపాలని డియ్యంకు వివరించారు.

డియ్యం దానికి సానుకూలంగా స్పందించారు. స్కూల్‌లో ఎలక్ట్రిసిటీ సమస్య ఉన్నందువల్ల ఎలక్ట్రిసిటీ ఏడితో మాట్లాడరు.హాస్టల్‌లో త్రాగు నీరు, మూత్రశాలలో మరుగుదొడ్లను సమస్యల గురించి తెలుసుకోగా సమస్యలు ఉన్నవని వివరించిగా స్పెషల్ ఆఫీసర్ రజితతో మాట్లాడి ఇట్టి సమస్యను త్వరితగతన పూర్తి చేయాలని కోరారు. వారితో పాటు కోరుట్ల మండల బీఆర్ఏస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్,మాజీ సర్పంచ్ అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ రాకేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్య మల్యాల**



కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు సందర్భంగా మల్యాల మండల కేంద్రం బ్లాక్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ నాయకులు మంగళవారం కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, పోతారం, నూకపల్లి సింగల్ విండో చైర్మన్‌లు సాగర్ రావు, మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ తైదల శ్రీలత, మాజీ సర్పంచులు సుంకే లచ్చయ్య, ఎడిపల్లి అశోక్, కొండగట్టు ఆలయ మాజీ డైరెక్టర్ కొంక నర్సయ్య, నాయకులు ఎండి అజార్, బెజ్జంకి చిన్న దుర్గయ్య, మిట్టపల్లి దశరథం, ఎండి రియాజ్, పూడూరు చందు, కోరుట్ల రవీందర్, కాంతయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దాశరథి సాహిత్యం తెలంగాణకు మణిహారం

**- కళాశ్రీ అధినేత గుండేటి రాజు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ కవి, నా తెలంగాణ కోటి రత్నాల వీణ అని చాటి చెప్పిన మహాకవి స్వర్గీయ దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక దేవిశ్రీ గార్డెన్ జగిత్యాలలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు మాట్లాడుతూ దాశరథి సాహిత్యం ముందు తరాలకు ఆదర్శమని, ఆనాడు నిజాం నిరంకుశ పాలనపై తన రచనలతో ప్రశ్నించిన కవి కేసరి దాశరథి, నేడు రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా శత జయంతి వేడుకలు నిర్వహించడం హర్షణీయమని కొనియాడారు. దాశరథి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కవులు దాశరథి సాహిత్యం పై కవితాగానం ఆలపించారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ప్రధాన అడ్మిన్ అయిత అనిత, లక్కారాజు శ్రీలక్ష్మి, ములస్తం లావణ్య, మద్దెల ప్రభాకర్, ఓదెల గంగాధర్, సవిత కంకటి, రుద్రాంగి రాధ, రుద్రాంగి రమాదేవి, రుద్ర మాణిక్యం, డాక్టర్ శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టులకు అర్హులైన వారినుండి దరఖాస్తులను ఆహ్వానిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.ఇందుకు సంబంధించిన ఖాళీల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.ఇంగ్లిష్-1,కామర్స్-2, కంప్యూటర్ సైన్స్ అప్లికేషన్-1, పొలిటికల్ సైన్స్-01,జువాలజీ-01, బోటనీ-01,కెమిస్ట్రీ-1,మ్యాథ్స్-1చొప్పున ఖాళీలు ఉన్నాయని తెలిపారు.



కమీషనర్ ప్రొసీడింగ్స్ ఆదేశాలకు లోబడి పోస్టు గ్రాడ్యుయేషన్లో 55శాతం మార్కులుండి, నెట్, సెట్, పీహెచ్‌డి, టీచింగ్‌లో అనుభవం ఉన్న వారికి వెయిటేజీ ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తేదీ జులై 24 రోజున సాయంత్రం 4.00 గంటలలోపు తమ బయోడేటాతో పాటు దరఖాస్తులను కళాశాల ఆఫీస్‌లో సమర్పించగలరు. ఇందుకు సంబంధించిన ఇంటర్వ్యూలను తేదీ 26 జూలై 2025 శనివారం రోజున ఉదయం 10 గంటలకు ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో నిర్వహించబడును. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఇంటర్వ్యూకు హాజరు కాగలరు అన్నారు.

## సత్యానంద ఆశ్రమానికి ఎంపీ నిధులు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని ఐలాపూర్ గ్రామంలో మన నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ ఎంపీ నిధుల నుండి శ్రీ భగవాన్ సత్యానంద ఆశ్రమం ఐలాపూర్‌లో నాలుగు లక్షల రూపాయలు ప్రొసీటింగ్ కాపీనీ ఈ రోజు రాచకొండ యాదగిరి బాబు జిల్లా అధ్యక్షులు చేతులు మీదుగా ప్రొసిడింగ్ కాపీని ఆశ్రమ భక్తులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కో కన్వీనర్ గుంటుక సదాశివ్, జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబల్ల సుదర్శన్, మండల అధ్యక్షులు పంచరీ విజయ్, సర్పంచ్ గుగ్గిళ్ళ తుకారాం, ఉపసర్పంచ్ లింగారెడ్డి, తిరుపతి రెడ్డి, ఐలాపూర్ గ్రామ బూతు అధ్యక్షులు ఎలేటి రాజు, అల్లూరు రాజారెడ్డి, అన్నెల సురేష్, భీమనాతి మదన్, రాజశేఖర్, కటకం నాగరాజు, జలంధర్, జుంగోని నారాయణ, వేల్పుల నరసయ్య, అంకం రవి, ఆశ్రమం అధ్యక్షులు మల్యాల బుచ్చిలింగం, లింగమూర్తి, నరేష్, వేణు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో నేషనల్ ఫ్లాగ్ అడాప్షన్ డే

**సూర్య కోరుట్ల టౌన్**

నేషనల్ ఫ్లాగ్ అడాప్షన్ డే సందర్భంగా, లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో స్థానిక లిటిల్ జీనియస్ హైస్కూల్‌లో మంగళవారం ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు జాతీయ పతాకం ప్రాముఖ్యత, దేశభక్తి విలువలు గురించి అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.విద్యార్థులు తమ భావజాలాన్ని గీతాల ద్వారా,ప్రసంగాల ద్వారా చక్కగా ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో మిలిటరీలో దేశరక్షణకు సేవలందించిన సైనికులను కృతజ్ఞతగా క్లబ్ తరపున శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో



వక్తలుగా పోతని ప్రవీణ్ కుమార్, రాధాకృష్ణ, క్లబ్ ప్రెసిడెంట్ లయన్ జీవన్ రెడ్డి ప్రసంగించి జాతీయ పతాకం ప్రాముఖ్యతను, దేశం పట్ల మన బాధ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఏలేటి లక్ష్మారెడ్డి,కోశాధికారి నల్ల గంగాధర్, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ Ln గుంటుక చంద్రప్రకాశ్, రీజియన్ చైర్మన్ Ln గుంటుక సురేష్ బాబు, Ln దండంరాజ్ స్వరాజ్, Ln బండి మహాదేవ్, Ln నరేంద్ర, బెజ్జంకి శ్రీనివాస్ రావు, Ln కల్లెం గంగారెడ్డి, Ln K.రాజేంద్రప్రసాద్, Ex సర్వీస్‌మెన్ మచ్చ ప్రవీణ్, లిటిల్ జూనియస్ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఉత్సవాలకు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్‌కు ఆహ్వానం

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల మున్సిపల్ తాజా మాజీ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్‌ను వారి నివాసంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శ్రీ శ్రీ దుర్గా సేవా సమితి పోచమ్మ వాడ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ ముత్యాల పోచమ్మ పలారం బండి ఊరేగింపు కార్యక్రమానికి హాజరు కావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మారం రవిశంకర్, గంగ గౌతమ్, గడ్డం వెంకటేష్, పోతర్ల అరుణ్ యాదవ్, బూసి విజయ్, పుల్ల హరీష్, సాయి, వసంత్, మాధవ్, అంజి, శ్రీ దుర్గా సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు చెల్లించాలని వినతి

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈ పంచాయతీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఆపరేటర్లకు వేతనాలు రావడం లేదని మంగళ



వారం స్థానిక ఎంపీడీవో చౌడారపు గంగాధర్‌కు వినతి పత్రం సమర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ముగ్గురు పనిచేస్తుండగా వారికి గత నాలుగు నెలల నుండి వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఈ పంచాయతీ ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారడంతో పాటు నిత్యాసర వస్తువులకు సైతం ఎదుర్కొంటున్నామని వాపోయారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఈ పంచాయతీ ఆపరేటర్లు చక్రల రామకృష్ణ, స్వప్న ఉన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

**సూర్య - కథలాపూర్**

మండలంలోని తాండ్రియాల, అంబారిపేట ఉన్నత పాఠశా లలను మంగళ వారం జిల్లా విద్యాదికారి రాము ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సంధర్బంగా తాండ్రియాల పాఠశాలలో అదనపు గది, మూత్రశాలల పను



లను వెంటనే ప్రారంభించా లని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యా యులకు సూచించారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై ఆరా తీశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి లొకిని శ్రీనివాస్, సెక్టోరి యల్ కో-ఆర్డినేటర్ సత్యనారాయణ, రాజేష్, ప్రధానోపాధ్యాయులు కిషన్ రావు, స్వామి, సిఆర్‌పిలు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమం

**సూర్య కొడిమ్యాల**

NSS యూనిట్ ఆధ్వర్యంలో "వన మహోత్సవ" కార్యక్రమాన్ని కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం నిర్వహించరు. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ వేణు సమక్షంలో వివిధ పూల మొక్కలు, పండ్ల మొక్కలు మరియు వివిధ రకాల మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో NSS ప్రోగ్రాం ఆఫీసర్ బండ్ల భాస్కర్ అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

బుధవారం 23 జూలై 2025



## అతి తక్కువ ధరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇటుక సరఫరా

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



పెద్దపల్లి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుకలను అతి తక్కువ ధరకు అందించేలా కలెక్టర్ చర్యలు చేపట్టారు.ఒక్కో ఇటుక 5 రూపాయల 50 పైసలకు సరఫరా చేసేందుకు ఇటుక బట్టీల యాజమానులు నిర్ణయించారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం తెలిపారు.ఇటుక బట్టీల యాజమానులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి పెద్దపల్లి జిల్లాలో ఉన్న 102 ఇటుక బట్టీల నుంచి తక్కువ ధరకు ఇటుక సరఫరా చేయాలని వారిని ఒప్పించడం జరిగింది.మొదటి విడత కింద పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం 9 వేల 421 ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపు చేయగా ఇప్పటివరకు 6 వేల 18 ఇండ్లను లబ్ధిదారులకు మంజూరు చేసామని, 3 వేల 847 గృహాలకు మార్కింగ్ చేసి బేస్మెంట్ పనులు జరుగుతున్నాయని అన్నారు.ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 12,000 ఇటుకల అవసరం అవుతాయని, ఒక్కో ఇటుక 5 రూపాయల 50 పైసలకు సరఫరా చేసేందుకు జిల్లాలో ఉన్న 102 ఇటుక బట్టీల యాజమాన్యుల సమావేశంలో నిర్ణయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి, శ్రీరాంపూర్, పాలకుర్తి, కమాన్ పూర్ మండలాల్లోని లబ్ధిదారులకు పెద్దపల్లి మండలంలో తయారుచేసిన ఇటుక బట్టీల నుంచి, సుల్తానాబాద్ ఓదెల, ఎలిగేడు, జూలపల్లి మండలాల్లోని లబ్ధిదారులకు సుల్తానాబాద్ మండలంలో తయారుచేసిన ఇటుక బట్టీల నుంచి సరఫరా అవుతుందని అన్నారు.ధర్మారం మండలంలోని ఇటుక బట్టీలు ధర్మారం మండలానికి, రామగిరి, రామగుండం మండలాల్లో తయారు అయ్యే ఇటుక బట్టీల నుంచి రామగిరి మంథని ముత్తారం మంథని మండలాలకు ఇటుకల సరఫరా అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం అవసరమైన ఇటుకలను ప్రతి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుడు ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి ద్వారా ఒకేసారి లిఫ్ట్ చేయుటకు వాహన సంఖ్యతో పర్మిట్ లెటర్ ఎంపీడీవో ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను పూర్తి స్థాయిలో త్వరగా నిర్మించుకోవాలని, ఈ ప్రక్రియను పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి, పిడి హౌసింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## వేదమంత్రోచ్చారణ మధ్య మహా సుదర్శన యాగం, కుంకుమార్చన

### - నేడు రాజశ్యామల యాగం, ప్రత్యంగిరా, వారాహి దేవి హెూమాలు

సూర్య-గోదావరిఖని:



మహా సుదర్శన, రాజశ్యామల త్రయాహ్నిక యజ్ఞ మహోత్సవంలో భాగంగా మంగళవారం రాష్ట్రీయ సాధు సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు తుడి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని సత్యసాయి మందిరంలో వేదమంత్రోచ్చారణల మధ్య మహా సుదర్శన యాగం, స్త్రీ మూర్తులచే కుంకుమార్చన ఘనంగా జరిగింది. ఈ యజ్ఞ కార్యక్రమంలో కేదారనాథ్ క్షేత్ర పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శివ రుద్ర స్వామీజీ విచ్చేసి మార్గదర్శనం చేశారు.నివేదన, మంత్రపుష్పం, ఆశీర్వచనం అందించారు. ఈ యజ్ఞంలో శ్రీ రాజ రాజేశ్వర పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ అంబికేశ్వరా స్వామి, శ్రీశ్రీశ్రీ కరుణనంద గిరి స్వామి, శ్రీశ్రీశ్రీ అభినవ కల్యాణ నంద భారతి స్వామి,శ్రీశ్రీశ్రీ రాఘవేంద్ర స్వామి, శ్రీ త్రిశక్తి షణ్ముఖ స్వామి, శ్రీ మాత మహేశ్వరి దేవి జీ, శ్రీ శివ ప్రియానంద స్వామి జీ పాల్గొన్నారు. బుధవారం నాడు రాజశ్యామల యాగం, ప్రత్యంగిరా, వారాహి దేవి హెూమాలు, పూర్ణహుతి, మంత్రాపుష్పం మహదాచిర్వచనంతో పాటుగా అన్న ప్రసాద వితరణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవతలను ప్రసన్నం చేసుకుని వారి అనుగ్రహం పొందాలని కోరారు. ఇంకా ఈ ఉత్సవంలో త్రిశక్తి మాత స్వచ్ఛంద సేవ సమితి సభ్యులు కోమల్ల మహేష్, అరవింద్ స్వామి, మచ్చ విశ్వాస్, కుమారస్వామి, రవి భవాని, రాజు అమ్మ, మీసాల కృష్ణ, ఎం.శంకరయ్య, మల్లేశ్వర్ రావుతో పాటు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

సూర్య మంథని



జెడ్పిహెచ్ఎస్ మంథ ని హై స్కూల్ విద్యార్థులకు షీ టీం తో అవగాహన సదస్సు నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ఐ లావణ్య ఆధ్వర్యంలో మంథనిలోని జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్లో నిర్వహించిన సదస్సులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ, మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో, కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురిచేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్లకు గురవుతున్నారని వాటి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని, మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, హెడ్ మాస్టర్ శ్రీనివాస్, ఇంచార్జి హెడ్ మాస్టర్ కొమురయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు మృతి చెందిన 36 గొర్రెలకు తహసిల్దార్ పంచనామా

సూర్య,మంథని రూరల్



మంథని మండలంలోని చిల్లపల్లి గ్రామానికి చెందిన పుట్ట పోషం గొర్లు సోమవారం పిడుగుపాటుకు మృతి చెందగా మృతి చెందిన 36 గొర్రెలను మంథని తహసీల్దార్ కుమార్ స్వామి, ఆర్ఐ అనిల్ రెడ్డి మంగళవారం పంచనామా చేశారు.అనంతరం పశువైద్య అధికారి రవికుమార్ మృతి చెందిన గొర్రెలకు పోస్ట్ మార్టం నిర్వహించారు.ఈ సందర్భంగా గొర్రెల కాపరి పుట్ట పోశం మంథని తహసిల్దార్ కుమార్ స్వామిని ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం వచ్చేల చేసి ఆదుకోవాలని వేడుకున్నాడు. తహసిల్దార్ స్పందించి పిడుగు పాటుతో మృతి చెందిన గొర్రెలకు ప్రభుత్వం నుండి నష్ట పరిహారం రావటానికి జిల్లా కలెక్టర్ కు నివేదిక పంపించి గొర్రెల కాపరిని ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో మంథని తహసీల్దార్ కుమార్ స్వామి,ఆర్ఐ అనిల్ రెడ్డి,పశువుల వైద్య అధికారి రవి కుమార్,రచ్చపల్లి బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ కానవేన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో శాఖాంబరి ఉత్సవాలు

సూర్య కాల్వ శ్రీరాంపూర్



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి శాఖాంబరి ఉత్సవాలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. నైవేద్యము సమర్పించి అమ్మవారి ఆశీర్వాదం పొందారు. అదేవిధంగా ఆర్యవైశ్య మహిళలు ఆషాడ మాస సందర్భంగా గోరింటాకు ఫంక్షన్ నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు యాంసాని రాఘవులు, ప్రధాన కార్యదర్శి కోలేటి అశోక్,సభ్యులు టి రాజేంద్ర ప్రసాద్,గుల్బం,భూమయ్య, ఇమ్మడి శ్రీనివాస్,నార్ల రాజయ్య,పురం చంద్రయ్య,గుల్బం వేణు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటుదాం... పర్యావరణ రక్షిద్దాం...

- ఎంఈఓ విజయ్ కుమార్

సూర్య సెంటినరీ కాలనీ



మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించామని కమాన్ పూర్ విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం కమాన్పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో డెల్టా క్యాబ్స్ సిఈఓ సంతోష్ గుప్తా ఆదేశాల మేరకు దీపం గ్లోబల్ ఫౌండర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ నేడు అడవులు అంతరించిపోతున్నాయని, అలాగే గ్రామాల్లో చెట్లు లేక కాలుష్యం పెరిగిపోతుందని అన్నారు. అలాగే అడవుల్లో పండ్లు ఫలాలు లేక గ్రామాల్లోకి కోతుల బెడద తీవ్రమైందని అన్నారు.ప్రతి ఒక్కరు తమ వంతుగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గసిగంటి రమేష్, రాజేశ్వరరావు, రేణుక, రజిత కుమారి పాల్గొన్నారు.

## కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

సూర్య ఎలిగేడు



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖ రాలను అధిరోహించాలని ఎలిగేడు ఎస్ఐ సత్యనారాయణ అన్నారు. మంగళవారం సుల్తాన్పూర్లోని ప్రగతి టెక్నో స్కూల్ విద్యార్థులు ఎస్సైని కలిసి పూల బొకె అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలీస్ స్టేషన్లో పోలీసులు నిర్వహించే విధులు, బాధ్యతలు, పనితీరును వివరించారు. పోలీసులంటే భయపడ వద్దని, ప్రజల రక్షణ కోసమే తాము పనిచేస్తున్నామని ఎస్సై వివరించారు. క్రమశిక్షణ అలవాటు చేసుకుని కృషి, పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని విద్యార్థులకు సూచించారు. సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదిగిన పుడే తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరుతాయి తెలిపారు. విద్యార్థులందరూ తమ అభిరుచులు భవిష్యత్తులో ఎంచుకున్న ఆశయాలను తెలపడంతో ఎస్సై సత్యనారాయణ వారిని అభినందించారు. విద్యార్థుల వెంట ప్రగతి టెక్నో స్కూల్ కరస్పాండెంట్ గర్రెపల్లి కావ్య-సురేందర్, ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## శ్రీపాద స్మారక బస్ షెల్టర్ నిర్మాణానికి మెటీరియల్ అందజేత

సూర్య సెంటినరీ కాలనీ

రామగిరి మండలం బేగంపేట గ్రామంలో జరుగుతున్న స్వర్గీయ శ్రీపాద స్మారక బస్ షెల్టర్ నిర్మాణానికి మెటీరియల్ అందజేసినట్లు దాసరి శివ తెలిపారు.కేశోరాం మాజీ సర్పంచ్ ఎండి.మంజూర్ ఇటుకలను కమాన్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు సిమెంట్ బస్తాలను అందజేయగా దుద్దిల్ల కుటుంబంపై అభిమానంతో అందజేసినందుకు గాను వారికి ఈ సందర్భంగా దాసరి శివ ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండలంలోని పూడూరు ప్రధాన చౌరస్తాలో మంగళవారం రోజున %దీ=ా% పార్టీ కొడిమ్యాల మండల శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ మాజీ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ 66వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుతు సంబరాలు జరుపుకున్నారు.ముఖ్య అతిథులుగా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు పునుగొటి కృష్ణారావు, %దీ=ా% పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్ హాజరయ్యారు.పునుగోటి కృష్ణారావు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించి, కరీంనగర్ పట్టణాన్ని స్మార్ట్ సిటీలో చేర్పించుటకు వారు చేసిన కృషి మరువలేనిది అన్నారు కెసిఆర్ కుడి భుజంలా ఉంటూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి వివరిస్తూ దేశంలోని అన్ని పార్టీలను ఒప్పించిన మహా మేధావి అని కొనియాడారు.పులి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతు వినోద్ కుమార్ కొండగట్టు ఆంజనేయస్వామి, వేములవాడ రాజరాజేశ్వర స్వామి, ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి తెలంగాణ రాష్ట్రానికి కరీంనగర్ జిల్లాకు మరింత సేవ చేసే భాగ్యం ఆ భగవంతుడు కల్పించాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి వినోద్ కుమార్ జన్మదిన సంబరాలు ఘనంగా నిర్వహించు కున్నారు.ఈ కార్యక్రమంలో తిరుమలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్,తాజా మాజీ మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, కొడిమ్యాల సింగిల్ విండో డైరెక్టర్ పర్లపల్లి ఆనందం, పూడూరు గ్రామ శాఖ అధ్యక్షులు ఈదురి అబ్రహం,మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుండు హన్మయ్య, చింతపంంటి ఆదయ్య, మాజీ సర్పంచులు ఒల్లాల లింగాగౌడ్, ఏగుర్ల తిరుపతి, గరిగంటి మల్లేశం,చెట్ పల్లి హరేందర్, బొడ్డు రమేష్,పిల్లి మల్లేశం,నరేష్, మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు ల్యాగల రాజేశం, తాజా మాజీ డైరెక్టర్లు సురేష్ రావు బీరయ్య, వివిధ గ్రామాల పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తూరి స్వామి, ఆకునూరి మల్లయ్య, చెల్లా లక్ష్మణ్, నీలగిరి విద్యాసాగర్ రావు,మహిళా విభాగం నాయకురాలు గాదే స్రవంతి, రైతు విభాగం అధ్యక్షులు బండి రాజేందర్ గౌడ్, బీసీ విభాగం మండల అధ్యక్షులు కుంట మల్లేశం, మండల కార్యదర్శులు రమేష్ గౌడ్, రాజ్ పాల్, బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి ఎండ్రికాయల శ్రీనివాస్ ,నాయకులు ఈ దూరి మహేష్, రాచకొండ చంద్రమోహన్,%వీణ% ఆశీం, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు





## తక్కళ్ళపల్లి పాఠశాలకు పూర్వ విద్యార్థుల వాటర్ ఫిల్టర్ బహుకరణ

**సూర్య - కథలాపూర్**

మండలంలోని తక్కల్లపల్లి పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఉన్నత పాఠశాలకు వాటర్ ఫిల్టర్ ను బహుకరించారు.తాము చదువుకున్న పాఠశాలకు ఏదైనా చెయ్యాలనే ఆలోచన తో విద్యార్థులకు తాగు నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో వెంటనే 2003-04 సంవత్స రంలో చదువుకున్న మిత్రులు కలిసి రూ: 35 వేల విలువ చేసే మినరల్ వాటర్ ఫిల్టర్ ను తమకు చదువు బుద్దులు నేర్పిన గురువు అప్పటి ప్రధానో పాధ్యాయుడు గుర్రం శ్రీనివాస్ ఆద్వర్యంలో పాఠశాలకు అందజేశారు. పూర్వ విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా ఉపాద్యాయురాలు గుర్రాల భారతి, జయ లక్ష్మి,పూర్వ విద్యార్థులు ముబిన్, ఆర్సే వెంకటేష్, జిల్లా రాజు,ముంజ రమేష్, అర్జున్, జిల్లా చంద్ర మౌళి, వేంపేట సంజీవ రెడ్డి, లక్ష్మారెడ్డి, గంగారాం, లక్ష్మీ ,గంగజల,గంగారెడ్డి,అశోక్ తదితరులు ఉన్నారు.

## హిమ్మత్ నగర్ గ్రామస్థుల బిక్షాటన

**- 13వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష**

**సూర్య, వీణవంక**




తమ రెవెన్యూ గ్రామమైన కొండపాక ఇసుక రీచ్ ద్వారా మా గ్రామం నుండి రవాణా జరుగుతున్న ఇసుక లారీలలో కొండపాక గ్రామస్తుల వలె పరదాలు కప్పే పనిలో మాకు వాటా కల్పించాలని వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామస్థులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష మంగళవారానికి 13వ రోజుకు చేరుకొంది. ఈ సందర్భంగా నిరసనలో భాగంగా గ్రామస్థులు గ్రామంలో ఇంటింటికి బిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం మాజీ ఎంపిటిసి, రాజకీయ కురువృద్ధుడు గెల్లు మల్లయ్య మాట్లాడుతూ తమ గ్రామం పురా తన కాలం నుండి కొండపాక రెవెన్యూలో కొనసాగుతుందని, నేటి వరకు అన్నదమ్ముల వలె సంబంధాలున్నాయని, ఆ గ్రామం నుండి క్షౌర వృత్తి, పండుగ, పబ్బాలకు డప్పులు మా గ్రామంతోనే ముడిపడి ఉన్నాయని అన్నారు. అంతే కాకుండా గ్రామం రెవెన్యూ, మైనింగ్ కు సంబంధించిన డబ్బులు ఆ గ్రామ పంచాయతిలో జమ అవుతున్నం దున్న, విడదీయరాని బంధం ఉందని అన్నారు. అందుకని పనిలో వాటా కల్పించాలని కేంద్ర మంత్రితో పాటు జిల్లా కలెక్టర్, తహశీల్దార్, వివిధ శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, దీనిపై అధికారులు చొరవ చూపనట్లయితే ఆమరణ దీక్ష కు పూనుకొంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ విండో చైర్మన్ సమ్మయ్య, మాజీ ఎంపిటిసి మమత తిరుపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రమేష్, గ్రామస్థులు భాస్కర్ రెడ్డి, నల్ల రవీందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, గట్టయ్య, లకోట వెంకన్న, సంపత్ రావు, రాచర్ల మల్లయ్య, రాజ మల్లు, జాఫర్ తో పాటు బండారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జన వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య మెగా శిబిరం

**సూర్య, జమ్మికుంట రూరల్**




ప్రజలు అనారోగ్యకరమైన అల వాట్లను దూరం పెట్టి సమ తుల్యతతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, తద్వారా ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని జమ్మికుంట మాజీ ఎంపిపి దొడ్డే మమత - దుర్గా ప్రసాద్ అన్నారు. జన వికాస ఆధ్వర్యంలో మంగళవారం జమ్మికుంట శ్రీ కార్తికేయ ఆసుపత్రి సౌజన్యంతో పెద్దంపల్లి గ్రామంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి దొడ్డే మమత - ప్రసాద్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బాలవికాస సంస్థ చేసే ప్రతి కార్యక్రమం ప్రజలకు ఉపయోగపడుతుందని ఆమె అభినంది ంచారు. ఈ సందర్భంగా శ్రీ కార్తికేయ హాస్పిటల్ వైద్యులు ముక్క శరత్ బాబు, ముక్క మౌనికలు మాట్లాడుతూ బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు ఆబాది జమ్మికుంట, కోరపల్లి, సిరిసేడు, కనగర్తి, ధర్మారం, మాచనపల్లి, వల్భాపూర్, పెద్దంపల్లి గ్రామాలలో నిర్వహించిన వైద్య శిబిరాలలో దాదాపు వెయ్యి మంది పేషెంట్లకు వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణి చేయడం తమకు ఒక మధురానుభూతిగా మిగిలిపోతుందని అన్నారు. ప్రజల ఆరోగ్యాల పట్ల బాలవికాస సంస్థ ఈ విధంగా కృషి చేయడం అభినందనీయమని అన్నారు. బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ ప్రతి మహిళ వంటిల్లును వైద్యశాలగా మార్చాలని ఆమె అన్నారు. అలాగే శ్రీ కార్తికేయ హాస్పిటల్ వైద్యులను సంప్రదించగానే ఈ ఉచిత వైద్య శిబిరానికి అంగీకరించినందుకు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు ముక్క శరత్ బాబు, ముక్క మౌనికలకు జమ్మికుంట మాజీ ఎంపిపి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బాల వికాస కో ఆర్డినేటర్ ఆసియా, శ్రీ కార్తికేయ హాస్పిటల్ స్టాఫ్ సాంబయ్య, అలేఖ్య, శృతి, శ్రీనాథ్, పెద్దంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ దొడ్డే అన్నపూర్ణ, మామిడాల తిరుపతి రెడ్డి, ఆశా వర్కర్ స్వరూప, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు శిక్షణా తరగతుల్లో భద్రతా సూచనలు

**- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పోలమన్**

**సూర్య కరీంనగర్**



డా. బి.ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్ సమావేశ మందిరంలో మేజర్ మరియు మైనర్ ప్రమాదాల్లో పాలుపడ్డ డ్రైవర్లకు నిర్వహిస్తున్న రెండవ రోజు శిక్షణా తరగతుల్లో కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి పోలమన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రమాదాల రేటు గణనీయంగా తగ్గిందని, డ్రైవర్లు ఆరోగ్యంగా ఉండటం, శ్రద్ధతో డ్రైవింగ్ చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. డ్రైవర్లు “కింగ్” లాంటి వారని, మద్యపానం దూరంగా ఉండాలని, వేగ నియంత్రణ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ బి. రాజు, డిప్యూటీ మేనేజర్ ఎస్. భూపతి రెడ్డి, పర్సనల్ ఆఫీసర్ జి. సత్యనారాయణ, ట్రాఫిక్ రిజర్వుడ్ ఎస్ఐ కె. ప్రసాద్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ టి. రవి కుమార్, సైకాల జిస్ట్ నాగేశ్వర్ రావు పాల్గొని భద్రతా సూచనలు, యోగా, ధ్యానం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

## ఇది రైతుల ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది.

**- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య - కథలాపూర్**



ఇది రైతుల ప్రభుత్వమని వారి కోసమే ప్రభుత్వం పని చేస్తుందని ఎవరు ఆదర్య పడవద్దని మంగళ వారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.రైతులకు అండగా నిలిచే ప్రభుత్వమని ఈ వర్షకాలంలో సరైన సమయంలో వర్షాలు లేక పోవడంతో ప్రాజెక్టు లలో లిఫ్టింగ్, రివర్స్ పంపింగ్ కు సరైన నీరు లేకపోవ డంతో వరద కాలువలో నీళ్లు నింపడానికి వీలు కాలేదని స్పష్టం చేశారు. ఎస్ ఆర్ ఎస్ పి 9, ఎల్లంపల్లి, ప్రాజెక్టు లలో మిగిలిన మూడు,నాలుగు టి ఎం సి ల నీరు నిల్వ అయిన వెంటనే వరద కాలువలో నీళ్లు విడుదల చేసే భాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రైతులు ఎటువంటి ఆందోళనలు చేయవద్దని పేర్కొన్నారు.

## విద్యార్థుల్లో డ్రగ్స్ వ్యసనంపై అవగాహన కల్పించిన కరీంనగర్ రూరల్ పోలీసులు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో, పై అధికారుల ఆదేశాల మేరకు మంగళవారం నగునూర్ గ్రామంలోని బీసీ హాస్టల్ ప్రాంగణంలో విద్యార్థులకు డ్రగ్స్ వాడకంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తక్కువ వయసులో తెలియకుండానే విద్యార్థులు, యువత డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల బారిన పడే ప్రమాదం ఉంది. డ్రగ్స్ వాడకం వల్ల కిడ్నీలు, లివర్, ఊపిరితిత్తులు వంటి అవయవాలు తీవ్రంగా దెబ్బతిని, ప్రాణాలు కోల్పోయే స్థితికి చేరుకుంటారు. ఎవరైనా డ్రగ్స్ కు బానిసులవుతున్నట్లు గుర్తించినప్పుడు, తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. మేము వారిని డీ-అడిక్షన్ సెంటర్లకు పంపించి చికిత్స ద్వారా వారి జీవితం మారేందుకు సహాయపడతాము” అని తెలిపారు.ఈ అవగా హన కార్యక్రమంలో నరేష్ (ఎస్.ఐ., కరీంనగర్ రూరల్), ఈ. భాస్కర్ (ఎక్సైజ్ ఎస్.ఐ.), తిరుపతి, వార్డెన్ రాజేశం, డాగ్ స్క్వాడ్ బృందం, బీసీ హాస్టల్కు చెందిన సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో మత్తుపదార్థాల పట్ల బాధ్యతాయుతమైన దృక్పథాన్ని ఏర్పరచడంలో మేళవించిందని నిర్వాహకులు తెలిపారు.

## మద్దిమల్ల గ్రామంలో రాత్రివేళ దొంగతనం

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచన**

**- ఎస్సై వేముల లక్ష్మణ్**

**సూర్య వీర్నపల్లి 12**



వీర్నపల్లి మండలంలోని మద్దిమల్ల గ్రామంలో సోమవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాల చెవి పగలగొట్టి చందనపు బ్రహ్మయ్య,చందనపు రాజేశం, ఇంటిలో దొంగతనానికి పాల్పడ్డారు. ఈ దొంగతనంలో దుండగులు రూ.30,000 నగదు, 9 గ్రాముల బంగారం, 55 గ్రాముల వెండిని అపహరించి పరారయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వేముల లక్ష్మణ్ తెలిపారు. ఈ నేపథ్యంలో వీర్నపల్లి ఎస్సై వేముల లక్ష్మణ్ గ్రామ ప్రజలకు కొన్ని సూచనలు చేశారు. ప్రజలు తమ ఇంట్లో డబ్బు లేదా విలువైన వస్తువులు ఉంచి వేరే ఊర్లకు వెళ్లే సందర్భాల్లో, స్థానిక పోలీస్ స్టేషన్కు లేదా ఇంటి పక్కవారికి సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే ప్రతి ఇంట్లో భద్రతను దృష్టిలో పెట్టుకొని సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

## బోయినిపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు,రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్ జన్మదినం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,రాష్ట్ర నాయకులు చీటీ నరసింగారావు,పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి,బొల్లి రామ్మోహన్,గజబింకార్ రాజన్న, కుంభాల మల్లారెడ్డి,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మంగళవారం కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టౌన్ ఏసీపీ వెంకటస్వామి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్‌లు కమీషనర్‌కు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. కమీషనర్ సాయుధ దళ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కమీషనర్ గౌష్ ఆలం పోలీస్ స్టేషన్ సిబ్బంది పరేడ్‌ను, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ (CCTNS)లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు. తెలంగాణ పోలీసులు వినియోగించే సీసీటీఎన్ఎస్-2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ-సమన్ల జారీ, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్,



బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలని ఆదేశించారు. ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. కరీంనగర్ వన్ టౌన్ స్టేషన్ పరిధిలోని అన్ని వార్డులను సెక్టార్లుగా, సబ్-సెక్టార్లుగా విభజించి, వాటికి వార్డుల వారీగా పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను నేర్చుకోవాలని, రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్ల వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో రికార్డుల మెయింటనెన్స్, పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ బాగుందని ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ మరియు అతని సిబ్బందిని పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్లోని ఎస్సైలు భాస్కర్ రెడ్డి, రాజన్న, సుమన్, శేఖర్ లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ మాజీ ఎంపీ తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదినం సందర్భంగా సందర్భంగా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యే క పూజా కార్యక్రమం నిర్వహించి బయట కూరగాయలు అమ్మే వారికి అల్పాహార వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ నగరానికి స్మార్ట్ సిటీని అందించిన స్మార్ట్ సిటీ ప్రధాత ఎంపీగా కరీంనగర్‌కి అనేక కేంద్ర ప్రభుత్వ పథకాలను కరీంనగర్‌కి అందించిన మహా మేధావి వినోద్ కుమార్ వారు రాబోవు రోజుల్లో ఇంకా అత్యున్నత పదవులను అధిరోహించాలని రాబోవు కరీంనగర్ ఎంపీ ఎన్నికలలో కరీంనగర్ ఎంపీగా గెలిపించుకుని మళ్లీ కరీంనగర్‌ని అభివృద్ధి పథంలో ముందుంచేలా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేసా రు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ బీఆర్ఎస్వీ ఇంచార్జ్ చుక్కా శ్రీనివాస్, నగర బీఆర్ ఎస్వీ అధ్యక్షులు బొంకూరి మోహన్, వెంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, గ్రంథాలయ మాజీ డైరెక్టర్ మల్లెంకి శ్రీనివాస్, దూలం సంపత్ గౌడ్, నారదాసు వసంతరావు, ఆరె రవి గౌడ్, వడ్లకొండ పరుశరామ్, అంజి, సతీష్, మహేష్, శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## బహిరంగ ప్రకటన

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన సయ్యద్ సయాద్ ఓద్దీన్, S/o నయిామోద్దీన్ నివాసం:కరీంనగర్ గారు చింతిరెడ్డి మనోజ్ రెడ్డి తండ్రి: సరోత్తం రెడ్డి వయస్సు: 35సం.లు, వృత్తి : వ్యాపారం,నివాసం:ఇంటి నెం:5-92/1 గోపాల్ పూర్,హన్మకొండ,వరంగల్ జిల్లా గారికి చెందిన లోగడ కరీంనగర్ కార్పొరేషన్ పరిధియందలి కాశ్మీర్ గడ్డ లోకాలిటికి చెందిన LIG Q.NO.2 RT8-1955-56 ఇంటి నెం:7-3-260 /2(పాతది,7-3-230/16(పాతది), 7-3-349 (కొత్తది), ఆర్.సి.సి.కప్పు గ్రౌండ్ ఫ్లోర్ విస్తీర్ణం: 1337.00 చదరపు అడుగులు, మరియు ఫస్ట్ ఫ్లోర్ విస్తీర్ణం:651.00 చ.అడుగులు మొత్తం విస్తీర్ణం: 110.5 చ.గ.లు గల ఇల్లు డాక్యుమెంట్ నెంబర్ 3231/2023 తేదీ: 28-3-2023ను తన కుటుంబ అవసరాల నిమిత్తం విక్రయించుటకు చూపగా నా క్లయింట్ కొనుగోలు చేయుటకు సమ్మతించి తేదీ:14-7-2025 రోజున సదరు విక్రయదారు అయిన చింతిరెడ్డి మనోజ్ రెడ్డి తండ్రి సరోత్తం రెడ్డి గారికి కొంత డబ్బు బయనగా ఇచ్చి విక్రయ ఒప్పందం కుదుర్చుకొని ఉన్నాడు.మిగతా విక్రయధనం రెండు నెలల వరకు రిజిస్ట్రేషన్ రోజున చెల్లించి తన పేరు గాని, తాను సూచించిన వారి పేరునగాని రిజిస్ట్రేషన్ చేయించుకోగలడు. కావున నా క్లయింట్ పైన పేర్కొన్న ఇంటి కొనుగోలుపై ఎవరికైనా ఏవైనా అభ్యంతరాలు, హక్కులు ఉన్నట్లయితే ఈ బహిరంగ ప్రకటన వెలుబడిన 15 రోజుల్లోగా తగు డాక్యుమెంట్లు ఆధారాలతో ఈ క్రింద తెలిపిన అడ్రస్‌ను సంప్రదించగలరు.లేనిచో అట్టి కొనుగోలు చేసిన ఇంటిపై ఎలాంటి అభ్యంతరాలు లేవని నా క్లయింట్ మిగతా డబ్బు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోగలడు. ఆ తర్వాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

విక్రయ ఇంటిహద్దులు: గ్రౌండ్‌ఫ్లోర్: తూర్పు:ఇతరుల ఇంటి.నెం. 7-3-350. పడమర: 45 ఫీట్ల రోడ్డు, ఉత్తరం:30 ఫీట్ల రోడ్డు, దక్షిణం:లేన్, ఫస్ట్ ఫ్లోర్ భాగము హద్దులు: తూర్పు:బాల్కనీ, పడమర: బాల్కనీ, ఉత్తరం: మెట్లు,బాల్కనీ, దక్షిణం: స్కై గలదు.

**ఆకుల నాగరాజు**
**న్యాయవాది**
**SSA రెసిడెన్సీ ఫ్లాట్.నం : 402**
**ముకరంపుర, కరీంనగర్ 9849639201**

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## అనుమానితులపై నిఘా పెంచాలి

**- అడిషనల్ డిసిపి భీం రావు**

**సూర్య, హుజురాబాద్**



పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానితులపై, రౌడీలపై తగిన నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని జిల్లా అడిషనల్ డిసిపి భీం రావు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో రికార్డులను ఆయన పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో గల వాహనాలు, ప్రాపర్టీ, తదితర రికార్డులను తనిఖీ చేసి వాటి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులను సాదరంగా రిసీవ్ చేసుకుని వారికి న్యాయం జరిగేటట్లు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ టి.కరుణాకర్, హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట గౌడ్, ఎస్ఐలు యూనస్ అహ్మద్ అలీ, డి. రాధా కిషన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య గంగాధర**



చొప్పదండి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం మంగళవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులకు సంబంధించిన విషయాలను గురించి ముఖ్యమంత్రితో చర్చించిన్నట్లు తెలిపారు. ఉత్తర తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధికి నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గం వరప్రదాయనిగా ఉన్న నారాయణపూర్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. చొప్పదండి నియోజకవర్గం లోని పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులకు సైతం నిధులు కేటాయించి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచిన్నట్లు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించడానికి అనుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన చేసిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



అనారోగ్యంతో వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన అర్హులైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సుడా కార్యాలయంలో లబ్ధి దారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు నరేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమంతో పాటు వివిధ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధిచేకూరేవిధంగా కృషి చేస్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. చెక్కులు పొందిన వారిలో మంద మహేందర్, సర్దార్ని దర్శన్ కౌర్,ఆస్మా సుల్తానా,మహమ్మద్ యూసుఫ్,షమీనాబేగం,గాజుల తిరుపతి తదితరులు ఉన్నారు.

## పదవి బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ తాసిల్దార్

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండల కేంద్రానికి నూతనంగా వచ్చిన డిప్యూటీ తహసిల్దార్ జి ప్రణీత్ పదవి బాధ్యతలు చేపట్టగా రేషన్ డీలర్ మండల అధ్యక్షుడు బోడ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో వారికి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించి వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రజనీకాంత్ రెడ్డి, రఘు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనాథ్, చంద్రారెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు స్వప్న,పద్మ బాలరాజు, స్వామి, కల్యాణ లక్ష్మి ఆపరేటర్ సజయ్, రేషన్ మండల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్**



శాతవాహన యూనివర్సిటీ బీఆర్ఎస్వి ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాతవాహన విశ్వవిద్యాలయంలో కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు బొంకూరి మోహన్ ఎస్ ఆర్ ఆర్ కళాశాల అధ్యక్షుడు నాయిని అన్వేష్ సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ మల్లెంకి శ్రీనివాస్, బిఆర్ఎస్వి కరీంనగర్ మండల అధ్యక్షుడు వడ్లకొండ పరశురాం, సీనియర్ నాయకుడు బోడ ఆంజనేయులు, మహేష్,సురేష్,రాజు,సందీప్,కళ్యాణ్,వెంకటేష్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## కోరా, జాన్సన్ ఎ.ఎన్.సి. పాఠశాలల్లో జాతీయ జెండా స్వీకరణ దినోత్సవం వేడుకలు

**సూర్య కరీంనగర్**



జూలై 22 వ తేదిన జాతియ జెండా స్వీకరన ధీనోత్సవ వేడుకలు ముగించుకొని నగరంలోని కోరా జాన్సన్, ఎ.ఎన్.సి. పాఠశాలల్లో చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి కార్యాక్రమాన్ని ప్రారంభించారు. జూలై 22 మన జాతియ జెండాలోని మూడు రంగులు కాషాయం పరాక్రమానికి,తెలుపు శాంతికి,ఆకుపచ్చ పచ్చదనానికి అశోక చక్రం ధర్మానికి ప్రతీక అని ప్రభుత్వం ప్రతిపాదించా రని మన జాతియ జెండాను మూడురంగుల లేధా మువ్వన్నెల జెండా అని పెర్కొన్నారు. విద్యార్థిని విద్యార్థులు జాతీయ జెండా పట్టుకొని వివిధ విన్యా సాలు,మార్చ్ కవాతునీ నిర్వహించి జాతియ జెండా గొప్పతనాన్ని విశిష్టతను తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గోని దేశభక్తిని చాటుకున్నారు.

## నూతన ఎస్ఐనీ కలిసిన బీజేపీ నాయకులు

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండల బిజెపి అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా గన్నేరువరం ఎస్ఐ బాధ్యతలు చేపట్టిన నరేందర్ రెడ్డిని గౌరవ పూర్వకంగా మండల నాయకులు అందరూ కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఇందులో బిజెపి నాయకులు సొల్లు అజయ్ వర్మ,ఎలేటి చంద్ర రెడ్డి, విలాసారం రామచంద్రం, పుల్లేల రాము, బండి తిరుపతి, అటీకం రామచంద్రం, అంజయ్య, అనంతరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలు తెలుసుకునేందుకు
# అధికారులకు సైన్ లాంగ్వేజీలో శిక్షణ
### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

దివ్యాంగుల సమస్యల్ని, భావాన్ని అర్థం చేసుకొని వారి సమస్యలను పరిష్కరించేందుకు సైన్ లాంగ్వేజి ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ కేంద్రం పరిధిలోని కలెక్టరేట్ లో గల ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో అధికారులకు "బేసిక్ ఇండియన్ సైన్ లాంగ్వేజి" శిక్షణను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల్ని, వారి భావాన్ని సరిగ్గా అర్థం చేసుకునేందుకు సైన్ లాంగ్వేజి ఉపకరిస్తుందని అన్నారు. అందుకే జిల్లా జిల్లాలో మొదటగా జిల్లా స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఏడు




రోజులపాటు సాగే ఈ శిక్షణ రోజుకు రెండు విడతలుగా ఉంటుందని అన్నారు. తదుపరి అన్ని పాఠశాలలు, భవిత కేంద్రాల సిబ్బందికి, ఆరోగ్యశాఖ అధికారులకు సైన్ లాంగ్వేజి శిక్షణ ఇస్తామని అన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం కల్పించిన అన్ని సౌకర్యాలు, ప్రయోజనాలను వారికి చెందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని అన్నారు. సైన్ లాంగ్వేజి నేర్చుకొని వారి విన్నపాలను సరిగ్గా అర్థం చేసుకోవచ్చని, తద్వారా వారి సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల, ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల, భవిత కేంద్రాలను అధికారులు సందర్శించాలని అన్నారు. నేర్చుకున్న సైన్ లాంగ్వేజితో అక్కడి పిల్లలతో సంభాషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్ ప్రాంతీయ శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన మైనార్టీల వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం
### - ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తానని, తెలంగాణలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల మైనార్టీల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం పెద్ద పెల్లికి చెందిన ప్రముఖ మైనార్టీ నాయకులు మీర్జా అహ్మద్ బేగ్ నివాసంలో మైనార్టీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు తో కలిసి అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి అడ్లూ రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రం తన పుట్టిన స్వస్థలం అని ఇక్కడికి వస్తే కుటుంబ సభ్యుల మధ్య వచ్చినట్టు ఉందని, ప్రముఖ మైనార్టీ నాయకులు మీర్జా అహ్మద్ బేగ్ తనను సన్మానించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రస్తుతానికి తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని, పెద్దపల్లి




పట్టణ కేంద్రంలో మైనార్టీల జనాభా అధికంగా ఉందని, త్వరలోనే తప్పకుండా పెద్దపెల్లి లో మహిళా డిగ్రీ కళాశాల, మైనార్టీ షాది ఖానా, మైనార్టీ గ్రంథాలయం ఎమ్మెల్యే విశారమణా రావుతో కలిసి ముఖ్యమంత్రితో చర్చించి మంజూ రు అయ్యేటట్లు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మైనార్టీ యువతకు మీర్జా అహ్మద్ బేగ్ ఆధ్వర్యం లో ఉచిత కంప్యూటర్ శిక్షణ గత ఐదు సంవత్స రాల నుండి నిర్వహించడం చాలా గొప్ప విష యమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ తాను గెలిచినప్పటి నుండి మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తున్నానని, గెలిచిన వెంటనే రాఘవపూర్ శివారులో ముస్లిమ్ స్మశాన వాటికకు రెండు ఎకరాల స్థలం మంజూరు చేయించానని, త్వరలోనే ఆ స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మిస్తామని, ఇందిరమ్మ ఇండ్లలో నిరుపేద మైనార్టీ సోద రులకు కేటాయించి ఇందిరమ్మ ఇంట్లో నిర్మించి చేస్తామని తెలిపారు. అనంతర కంప్యూటర్ శిక్షణ కేంద్రం లో ఉత్తీర్ణులైన పిల్లలకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. అనంతరం మీర్జా అహ్మద్ బేగ్, మోహిద్ బేగ్ లు మాట్లా డుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల పట్ల సానుకూలంగా ఉందని, మైనార్టీల అభ్యున్నతికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ బే గ్ కుటుంబ సభ్యు లు, జమాతే ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షులు ఎంఏ మోహిద్, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హై జావిద్, జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గందు సంజీవ్, సయ్యద్ మస్రత్, హది, అక్బర్ అలీ, తబ్రెజ్, అస్లాం, శ్రీమాన్, గోపగాని సారయ్య గౌడ్, ట్రాన్స్కో ఎస్ ఈ బొంకూరి సుదర్శన్, బొంకూరి రవీందర్, ముస్తాక్ మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది క్రమ-శిక్షణతో విధులు నిర్వహించాలి
### - ప్రజలతో మర్యాదపూర్వకంగా ఉండాలి - పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**సూర్య ఓదెల**

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం రోజు తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ ఎస్సై రమేష్ సిబ్బంది పుష్ప గుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహ నాలను పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకొని పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ లోని పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ స్టేషన్ రికార్డ్స్, హిస్టరీ షీట్స్, మండల భౌగోళిక స్థితి, నేరాల నమోదు, కేసుల స్థితిగతులు, కోర్టు క్యాలెండర్, సాంకేతికత మొదలగు వాటిని పరిశీలించారు. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలను నిరోధించాలని సిబ్బందిని ఆదేశించారు. పారదర్శకంగా పోలీసింగ్ ఉండాలి అని ప్రజలకు పోలీసు సేవలను వేగంగా అందించాలని సిబ్బందికి తెలిపినారు. గంజాయి రవాణా, వినియోగం నిరోధించేలా బాధ్యతగా పని చేయాలని అన్నారు. పెట్రోలింగ్ పెంచాలని, డయల్ 100 కాల్స్ పై సిబ్బంది వేగంగా స్పందించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పని చేయాలని అన్నారు. సైబర్ నేరాలు జరగకుండా ప్రజలు సైబర్ మోసాలకు గురి కాకుండా అవగాహన కల్పించాలని కోరారు. బాగా పని చేసే సిబ్బందికి రీవార్డ్స్, ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులకు స్పందించవలసిన బాధ్యత అందరిపై ఉంది అని



సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, బిట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఇంచార్జ్ ఏసీపీ శ్రీనివాస్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, పోత్కపల్లి ఎస్ఐ డి. రమేష్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ ఐ వెంకటేష్, సిసి హరీష్ ఉన్నారు.

# నూతన కానిస్టేబుళ్లకు టెక్నాలజీపై శిక్షణ
### - కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో కొత్తగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు టెక్నాలజీ వినియోగంపై దశలవారీగా శిక్షణ తరగ తులు నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. కమీషనరేట్ కేంద్రంలోని ఐటీ కోర్ కార్యాలయంలో పోలీసులు ఉపయో గించే వివిధ సాఫ్ట్‌వేర్‌లు, అప్లికేషన్‌లు, సాంకేతిక పరిజ్ఞానంపై ఈ శిక్షణ కొనసాగుతుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, కమీషనరేట్ వ్యాప్తంగా నూతన కానిస్టేబుళ్లకు ప్రాథమిక శిక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి టెక్నాలజీపై పట్టు సాధించేలా ఈ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఈ వారం రోజుల శిక్షణలో భాగంగా, పిటిషన్ డ్రాఫ్టింగ్ నుండి ఛార్జిషీట్ దాఖలు వరకు గల విధానాలు, సీసీటీఎన్ఎస్ - 2.0 (CCTNS - 2.0), పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (Petition Management System) లో ఈ-సమన్ల (e-Summons) జారీ, అమలు, టీఎస్-కాప్ (TS-Cop), హెచ్ఆర్ఎంఎస్ (HRMS), ఈ-సాక్ష్య (e-Sakshya), టెక్ డాటం (Tech Datum), ఐరాడ్ దర్పణ్ సీఈఐఆర్ (IRAD Darpan CEIR), సైబర్ క్రైమ్‌లో ఆర్థిక మరియు ఆర్థికేతర నేరాల గురించి, సీడీఆర్ (CDR) వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్, అప్లికేషన్‌లపై సమగ్ర శిక్షణ ఉంటుందని ఆయన వివరించారు. నేరాల ఛేదనలో సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు జి. విజయ కుమార్, వేణుగోపాల్, ఐటీ కోర్ కార్యాలయ ఇన్‌స్పెక్టర్ జె. సరిలాల్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి
### - ఇందిరా మహిళా శక్తితో చేయూత
### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
### -మేకప్, హెయిర్‌పై సెమినార్

**సూర్య, వేములవాడ**




మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాల్లో మహిళా బ్యూటీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మేకప్, హెయిర్ పై సెమినార్ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతీ ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలని అన్నారు. తాము ఎంచుకున్న రంగాల్లో రాణిస్తూ మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన పద్ధతులను అప్ గ్రేడ్ చేసుకుంటూ ముందుకు పోవలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు. అందులో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలు చేయూత ఇస్తుందని పేర్కొన్నారు.

# పురుగుల మందు త్రాగి ఇరువురి మృతి

**సూర్య, వీణవంక**





వీణవంక మండలం చల్లూరు పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ఎనగంటి చంద్రయ్య (53) అనే వ్యక్తి గత కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతుండేవాడని, మంగళవారం నొప్పి అధికం కావడంతో భరించలేక పురుగుల మందు తాగడంతో గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన చుక్క ఆదిత్య సెలవులకు ఇంటికొచ్చిన తరువాత తండ్రి సదయ్య ను బైక్ కొనివ్వాలని ఈనెల 20న అడుగగా కొన్ని రోజుల తర్వాత కొనిస్తానని చెప్పగా అదే రాత్రి పురుగుల త్రాగి తల్లి కి చెప్పగా వెంటనే ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

# రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు పరిష్కరించాలి

## - అక్రమ మైనింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటాం - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**



భూ భారతిలో భాగంగా రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. భూ భారతి చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక రవాణాపై జిల్లాలోని ఆర్డీఓలు, ఆయా మండలాల తహసీల్దార్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. భూ భారతి చట్టంలో భాగంగా ఇటీవల జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పురోగతి పై మండలాల వారీగా ఆరా తీశారు. దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. భూభారతిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్జీలను పరిష్కరిస్తామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీల్లో వార్డ్ ఆఫీసర్లు తమ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక సరఫరా అయ్యేలా తహసీల్దార్ల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమ మైనింగ్ జరుగుతున్నట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఇసుక, మొరం అక్రమ మైనింగ్ పై దృష్టిపెట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, కలెక్టరేట్ పర్యవేక్షకులు రామ్ చందర్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీ మహేష్ కుటుంబానికి వెలిచాల రాజేందర్ రావు పరామర్శ

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ పీటీసీలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తూ ఇటీవల గుండెపోటుతో మరణించిన మహేశ్ బాబు కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మంగళవారం సాయంత్రం పరామర్శించారు. కరీంనగర్ లోని కట్టరాంపూర్ లో ఉన్న వారి నివాసానికి వెళ్లిన వెలిచాల రాజేందర్ రావు హుజురాబాద్ ఏసీపీ మాధవి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. డీఎస్పీ మహేష్ చిత్రపటానికి రాజేందర్ రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మృతికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహేష్ ఆకస్మిక మృతి పట్ల తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని, మంచి పోలీస్ ఆఫీసర్ గా ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారని రాజేందర్రావు పేర్కొన్నారు. మహేష్ తన తండ్రి జగపతిరావు, తమ కుటుంబంతో ఆత్మీయంగా మెలిగేవారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు ఆర్ల మల్లేశం, ఆకుల నరసన్న, పిట్టల లింగయ్య, కట్ల సతీష్, కోదూరి రవీందర్ గౌడ్, అనంతుల రమేష్, పడిశెట్టి భూమయ్య, జక్కని ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక పై అత్యాచారం నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా

### - బాధితురాలికి 2 లక్షల రూపాయలు పరిహారం
### - కీలక తీర్పునిచ్చిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.రత్న పద్మావతి

**సూర్య, జగిత్యాల**



మైనర్ బాలికపై అత్యాచారం కేసులలో నిందితుడు మర్రిపల్లి సాయినాథ్ కు 20 సంవత్సరముల జైలు శిక్షతోపాటు రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ జగిత్యాల ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి, పోక్సో కేసుల స్పెషల్ సెషన్స్ జడ్జి రత్న పద్మావతి కీలక తీర్పునిచ్చారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారంమల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన మైనర్ బాలికను నిందితుడు మర్రిపెల్లి సాయినాథ్ (24) అనే వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం కింద ఏప్రిల్ 7, 2021 రోజున మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ యొక్క కేసును దర్యాప్తు చేసిన ఇన్స్పెక్టర్ శ్రీను, ఎస్.ఐ రవీందర్ లు కోర్టు కి ఆధారాలు సమర్పించగా పిపి, కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షాలను ప్రవేశపెట్టగా విచారించిన న్యాయమూర్తి రత్న పద్మావతి మంగళవారం నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 2000 రూపాయల జరిమాన విధించారు. బాధిత మైనర్ బాలికకు 2 లక్షల రూపాయలు పరిహారం ప్రకటిస్తూ తీర్పునిచ్చారు.ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలీసులు, ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన స్పెషల్ పీ.పీ రామకృష్ణ రావు, ఇన్స్పెక్టర్ శ్రీను, ఎస్.ఐ రవీందర్ , %జమీర్% ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ రంజిత్, %జమీర్% కానిస్టేబుల్స్ రాజు, శ్రీధర్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.



# 25న నిర్వహించే వికలాంగుల చేయూత ను విజయవంతం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఈ నెల 25వ తేదీన నిర్వహించే వికలా ంగుల చేయూతను విజయ వంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్పిఎస్) జిల్లా నాయకులు లక్ష్మపురం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రామగిరి మండలం లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెర్పీస్ రాష్ట్ర నాయకులు అంబాల రాజేందర్, ఏంఎస్ పి మండల ఇంచార్జ్ అగ్గిమల్ల కొమురయ్య, కో-ఇన్చార్జి మాతంగి కుమార్, విహెచ్ పిఎస్ సీనియర్ నాయకులు కన్నం స్వామి, గద్దల సురేష్, గంట వెంకటరెడ్డి, గంట మధుసూదన్ రెడ్డి, దాసరి సంతోష్, గూళ్ల రమేష్, సార్ల లచ్చయ్య,చర్ల రాజయ్య, కండెం శ్రీనివాస్, కోరోజు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ దార్ల సింహగర్జన మహాసభను విజయవంతం చేయాలి

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో వి.హెచ్.పి.ఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగకి ఆగస్టు 13న జరగబోయే చేయూత పెన్షన్ దార్ల సింహగర్జన మహాసభకు తెలంగాణ రాష్ట్రంలోని పెన్షన్ దారులు హైదరాబాద్ లో జరిగే ఎల్.బి స్టేడియంలో జరిగే మహాసభను విజయవంతం చేయడం కోసం మంగళవారం వీణవంక కేంద్రంలో సభ నిర్వహించడం జరిగిందని ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి, వి.హెచ్.పి.ఎస్ మండల ఇంచార్జి అంతడుపుల సంపత్ మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి మంద రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అనిల్ మాదిగ లు మాట్లాడుతూ చేయూత పెన్షన్ దారులు అందరూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి వెన్నంటి ఉండి మన హక్కులను మనం సాధించుకోవాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి

**సూర్య, వీణవంక**

మోదీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు అందిస్తున్న సైకిళ్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మండల విద్యాధికారి శోభారాణి, బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ తో కలిసి విద్యార్థిని, విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న దాదాపు 20వేల విద్యార్థిని, విద్యార్థులందరికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సైకిళ్లను అందించడం గొప్ప విషయమని అన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుకునే విద్యార్థుల ప్రయాణ, రవాణా కష్టాలు తప్పే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల ప్రయాణ రవాణా కష్టాల గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గొట్టుముక్కల సంపత్ రావు, మాజీ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, గొడుగు వినోద్, లింగారెడ్డి, ముత్యాల రవీందర్, భాస్కర్, మడికొండ వెంకటేష్, ఉడుత కుమార్, నాగరాజు, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, నాని, శ్రీనివాస్, యాదగిరి, కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# డిజాస్టర్ మేనేజ్మెంట్ కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**



జిల్లాలో డిజాస్టర్ మేనేజ్మెంట్ కోసం హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలు, వరదలు, ఆపద సమయాల్లో జిల్లా అధికార యంత్రాంగానికి సమాచారం అందించేందుకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో టోల్ ఫ్రీ నెంబర్ 24 / 7 అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రజలు అత్యవసర సమయంలో టోల్ ఫ్రీ నంబర్ కు 9398684240 కాల్ చేయాలని సూచించారు. వారు సంబంధిత అధికారులు సమస్య పరిష్కరిస్తారని తెలిపారు. జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.



# సాయి జీనియస్ హైస్కూల్లో జాతీయ జెండా ఆవిష్కరణ వేడుకలు

**సూర్య, కోరుట్ల టౌన్**

సాయి జీనియస్ హైస్కూల్ లో భారత జాతీయ జెండా ఆవిష్కరణ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ జాతీయ పతాకాన్ని 22-07-1947 నాడు మన రాజ్యాంగం ఆమోదించింది.మన తిరంగా( మూడు రంగుల) జెండా యొక్క ప్రాముఖ్యతను గురించి పిల్లలకు వివరించారు. మన జాతీయ పతాకాన్ని పింగళి వెంకయ్య రూపొందించారు.దీనిలో మూడు రంగులు,మధ్యలో అశోక చక్రం,యొక్క ప్రాధాన్యతను గురించి పిల్లలకు వివరించి కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఉపన్యాస,వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# 50 పడకల ఆసుపత్రి పనులు బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేపట్టిన పాతపనులకే కొత్తగా భూమి పూజలా

**- రాజన్న సిరిసిల్ల జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు - అసమర్థ కాంగ్రెస్ పాలనలో ప్రచారం ఘనం-ఫలితం మాత్రం శూన్యం**

సూర్య,ఇల్లంతకుంట.

ఇల్లంతకుంట లో 50 పడకల ఆసుపత్రిని బి ఆర్ ఎస్ మంజూరు చేసి, భూమి పూజ చేసిన పనులకే కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా భూమి పూజలే అని, అసమర్థత కాంగ్రెస్ పాలనలో ప్రచారం ఘనం ఫలితం శూన్యమేనని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పేర్కొన్నారు. మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లంత కుంట మండలంలో మానకొండూర్ శాసనసభ్యు లు కవ్వంపల్లి సత్యనారాయణ పర్యటించి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తెలంగాణ తొలి ముఖ్య మంత్రి వర్యులు కెసిఆర్, మాజీ ఆరోగ్య శాఖ మంత్రివర్యులు హరీష్ రావు సహకారాలతో అప్పటి మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డా.రసమ యి బాలకిషన్ ఎంతో కృషి చేసి 50పడకల ఆసుపత్రి కోసం ప్రొసీడింగ్స్ ఇచ్చి భూమిపూజ చేసినారని, మండల ప్రజానీకానికి పూర్తి



స్థాయిలో తెలుసునని,అప్పుడే సాధారణ ఎన్నికలు రావడంతో పనులు పెండింగ్ లో నిలిచిపోయినట్లు,అదే ప్రొసీడింగ్ కాపీ తో భూమి పూజ చేయడం విడ్డూరంగా ఉందని విమర్శలు చేశారు.అదే విధంగా జవారిపేట-సర్వక్కపేట గ్రామాల మధ్యన వున్న బిక్కు వాగు బ్రిడ్జి లేక గత ప్రభుత్వంలోనే ఆయా గ్రామాల ప్రజలు వర్షాలతో రాకపోకలకు ఇబ్బంది అవుతుందని రసమయి దృష్టి కి తీసుకెళ్లితే డిఎంఎఫ్టి నిధులతో బ్రిడ్జి నిర్మాణం కొరకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వెంటనే హై లెవెల్ బ్రిడ్జి నిర్మిస్తానని మాట ఇచ్చి నేడు మాటతప్పినట్లు తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన బ్రిడ్జినే ప్రారంభోత్సవం పేరుతో గొప్పలు చెప్పుకోవడం విడ్డురంగా వుందన్నారు.ఇల్లంతకుంటలో డబల్ బెడ్ రూం ఇండ్ల పంపిణి లో నిజమైన లబ్దిదారులకు ఇవ్వకుండా కాంగ్రెస్ నాయకులు చెప్పిన వాళ్ళకే ఇండ్లు ఇస్తున్నారని గతంలో తహసీల్దార్ సమక్షం లో సర్పంచ్,పాలకవర్గం నిర్వహించిన గ్రామ సభలో ప్రజలందరి ముందు, ప్రజా భిప్రాయం తో ఎంపిక చేసిన లబ్దిదారులకు కాదని వేరే వాళ్లకు అమ్ముకుంటున్నారని ప్రజలే చెబుతున్నట్లు చెప్పారు.నిజమైన అర్హులకు ఇండ్లు ఇవ్వని పక్షం లోబిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లబ్దిదారుల కు అండగా పోరాటం చేస్తామని హెచ్చరించా రు.ఈ సమావేశంలో పార్టీమండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి,కే వి ఎన్ రెడ్డి,ఉడుతల వెంకన్న, మీసరగం డ్ల అనిల్ కుమార్, సాదుల్, సావనపల్లి అనిల్, రాగటి రమేష్,పండుగ భాస్కర్, వొళ్లాల రవి, కార్తీక్,గౌతమ్,ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే రాష్ట్రవ్యాప్త విద్య సంస్థల బంద్ ను విజయవంతం చేయండి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్**

**సూర్య, సిరిసిల్ల టౌన్**




భారత విద్యార్థి ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యార్ంగ సమస్యలను పరిష్కరించాలని నేడు రాష్ట్ర వ్యాప్త పాఠశాలల,జూనియర్ కళాశాలల బంద్ ను విజయవంతం చేయాలని అన్నారు.గత ప్రభుత్వం విద్యార్థి,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించ డంచే అధికారాన్ని కోల్పోయిందని,గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను తాము చేయమని విద్యారంగానికి పెద్దపీట వేస్తూ అన్ని విధాల అభివృద్ధి చేస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు గడిచిన ఇప్పటి వరకు విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించకుండా నాన్చివేత ధోరణి అవలంబిస్తుందని మండిపడ్డారు.ప్రజా పాలనని మాటల్లో చెపుతూ, ఆచరణలో అప్రజాస్వామిక పాలనను కొనసాగు తుందన్నారు.ఇచ్చిన ఆరు గ్యారంటీలను గాలికి వదిలేసి,ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని మాట్లాడుతున్నరని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, పెండింగ్ బకాయిలను,ఉద్యోగ ఖాళీలను,ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలుపరుస్తూ,జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నేడు తలపెట్టిన విద్య సంస్థల బంద్ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని విజవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్,జిల్లా కమిటీ సభ్యులు కదారి శివ,నాయకులు జశ్వంత్, సుశాంత్,సాయి శివ,శ్రేయాన్, సాజిద్,ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లిలో ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభం

**సూర్య, మేడిపల్లి**



మేడిపల్లి మండల కేంద్రంలో ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని మంగళవారం రోజు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిస్వార్థంతో సమాజంలో జరుగుతున్న కుళ్ళును నిరంతరం వెలికితీస్తూ సమాజ అభివృద్ధికి పాటుపడే ఎటువంటి లాభాపేక్ష కోరుకొని నిస్వార్థ సేవకులు జర్నలిస్టులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ చింతకింది లక్ష్మీపతి, ఉపాధ్యక్షులు రహీం, ప్రధాన కార్యదర్శి కార్యదర్శి మహేష్, సీనియర్ పాత్రికేయులు యదులాపురం దయాకర్, ఆంజనేయులు, రాం రెడ్డి, దేవయ్య, గణేష్, అశోక్, బక్కురి నరేష్, రఫీ, ప్రేమ్ కుమార్, ప్రభాకర్, వజ్ర లింగం, చిరంజీవి, గంగ నరసయ్య, మల్లేశం గౌడ్ లు పాల్గొన్నారు.

## ఇంటింటికి మోదీ అభివృద్ధి సందేశం తీసుకెళ్లండి

**- ఏఎంఆర్ గార్డెన్స్ లో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల**

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయాన్ని సాధించాలి**

**- బిజెపి మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి**

**సూర్య, ముస్తాబాద్**




భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు సొల్ల క్రాంతి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల కార్యాల సమావేశం ఏఎంఆర్ గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ ప్రత్యేక కార్యశాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతి బిజెపి కార్యకర్త ఒక ఛాలెంజ్ గా తీసుకొని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అనంతరం మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి మాట్లాడుతూ..."ఇది నాయకుల ఎన్నిక కాదు. కార్య కర్తల ఎన్నిక!"అని,గ్రామ అభివృద్ధి నిధులు వచ్చేది మన ప్రభుత్వాల నుంచి అని స్పష్టం చేశారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని, గ్రామస్థాయి వార్డు మెంబర్ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బిజెపి అభ్యర్థుల గెలవాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు ఎదునూరి గోపి, బుచ్చెల్లి మహేశ్వరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, భూత్ అధ్యక్షులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కేజీ వీల్స్ లో ఇరుక్కుపోయి వ్యక్తి మృతి

**సూర్య, బీర్పూర్**



బీర్పూర్ మండలం కొల్వాయిలో మంగళవారం గ్రామ శివారు లోని వ్యవసాయ భూమిలో ట్రాక్టర్ తో జంబు కొడుతుండగా ట్రాక్టర్ కేజీ వీల్స్ లో ఇరుక్కుపోయి చెట్ల గంగాధర్ (38) అక్కడికక్కడే మృతి చెందాడు. తన వ్యవసాయ పొలంలో నాటు వేయడానికి నెంబర్ టిఎస్ 01- ఈక్యూ-6138 నెంబర్ గల ట్రాక్టర్ తో పొలంలో జంబు కొట్టుతుండగా సాంకేతిక లోపం తలెత్తడంతో సరి చేసే క్రమంలో ఒక్కసారిగా ట్రాక్టర్ పైకి లేచి కేజీ వీల్స్ లో ఇరుక్కుని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ రవీందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## గత ప్రభుత్వ అవినీతికి చిహ్నాలే కూలిపోయిన చెక్ డ్యాములు

**- సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతికి చిహ్నాలే మానేరు నదిపై శిథిలమైన చెక్ డ్యాములని సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి విమర్శిం చారు. మంగళవారం సిపిఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మానేరు నదిలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన చెక్ డ్యాములను సందర్శించారు.ఈ సందర్భంగా పంతం రవి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సుమారు 110 కోట్ల వ్యయంతో మానేరు నదిలో 9 చెక్ డ్యాములు నిర్మిస్తే ఏడు చెక్ డ్యాములు మొదటి వరదకే కొట్టుకపోయాయని ఆరోపించారు. కాంట్రాక్టర్లు నాణ్యత లోపంతో పనిచేయడం వల్లే ఇలా జరిగినప్పటికీ,అప్పటి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కాంట్రాక్టర్లందరూ నాటి మంత్రి, నేటి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ బంధువులేనని, అందుకే ఎవరిపైనా చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య బండ లింగంపల్లి గ్రామ మానేరు నదిలో నాటి మంత్రి కేటీఆర్ ముందుచూపుతో నిర్మించిన చెక్ డ్యామ్ వల్ల నీరు నిలిచి అలుగుదుంకు తుందని ప్రకటించడం హాస్యాస్పదం అన్నారు. కూలిపోయిన చెక్ డ్యాములను కూడా తోట ఆగయ్య సందర్శించాలని హితువు పలికారు. చెక్ డాంలను సందర్శించిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్,సిపిఐ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కదారి రాములు, సోమ నాగరాజు, జంగం అంజయ్య, మీసం లక్ష్మణ్, అజ్జ వేణు, రవి తదితరులు ఉన్నారు.

## గ్రామీణ ప్రాంత రోడ్లపై దృష్టి పెట్టి నూతన రోడ్ల నిర్మాణం చేపట్టండి

**- సిపిఎం పార్టీ కన్వీనర్**

**సూర్య, బోయినపల్లి.**



బోయినపల్లి మండల పలు గ్రామాల రోడ్ల పరిస్థితి పూర్తి అధ్వానంగా తయారైంది. అందులో ముఖ్యంగా దేశాయ పల్లి నుంచి, రామన్న పేట వరకు, అలాగే బోయిన్ పల్లి నుంచి విలాసాగర్, విలాసాగర్ నుంచి గ ర్శకుర్తికి వెళ్లే రహదారి, విలాసాగర్ నుంచి, నాగుల మల్యాల మధ్యలో పూర్తి అద్వాన స్థితిలో రోడ్డు తయారయింది. ప్రభుత్వాలేమో గ్రామీణ ప్రాంత రోడ్లపై వేలకోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని చెప్పి మాటలకే పరిమితమైతుంది తప్ప ఎక్కడ కూడా క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంత రోడ్లపై దృష్టి కేంద్రీకరించడం లేదు. ఆర్భాటంలో బడ్జెట్ సమావేశాలలో గ్రామీణ ప్రాంత రోడ్లపై కోట్ల రూపాయలు, కేటాయిస్తున్న ట్లుగా అంకెల గారడీ చూపిస్తున్నారు. పనులు ఆచరించడంలో, నిర్మాణా లు చేపట్టడంలో పూర్తిగా నిర్లక్ష్యం వ్యవహరి స్తున్నారు. ఇప్పటికైనా గ్రామీ ణ ప్రాంత రోడ్లపై దృష్టి పెట్టి రవాణా ప్రయా ణంలో ప్రజలకు అసౌకర్యం గా కలగకుండా సంవత్సరాల తరబడి రోడ్లు అలాగే ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంత రోడ్లపై దృష్టి పెట్టి నూతన రోడ్లు నిర్మించాలని పత్రిక ముఖంగా ప్రజల పక్షాన మండల సిపి ఎం పార్టీ కన్వీనర్, గురిజాల శ్రీధర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ నాయకులు కుడుకల గిరిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అసలు సిసలైన ప్రజాకవి దాశరథి

**- తెలంగాణ సాహితి కరీంనగర్ జిల్లా శాఖ**

**సూర్య, కరీంనగర్ టౌన్**



తెలంగాణ సాహితి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం దాశరథి కృష్ణమాచార్య శత జయంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. తెలంగాణ సాహితి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి మానువాడ శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో... తెలంగాణ సాహితి రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు మాట్లాడుతూ "అసలు సిసలైన తెలంగాణ ప్రజా కవి దాశరథి కృష్ణమాచార్య నిజాం రాజు మా జన్మ జన్మల బూజు అని, నా గీతావలి ఎందాక పయనం భువనో అందాక భూగోళానికి అగ్గి పెట్టెద" అని పాలకు ల నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా ప్రజల పక్షము నిలిచి గెలిచిన మహాకవి దాశరథి కృష్ణమాచార్య అని అన్నారు. ఈ సమా వేశంలో తెలంగాణ సాహి తి జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ శంకర్ గౌరవాధ్యక్షు లు ఆడెపు రామనారాయణ, ఆర్గనైజర్ సెక్రెటరీ పురుషోత్తం సతీష్, మానువాడ వనజ, లయన్స్ క్లబ్ గోల్డెన్ శతవాహన అధ్యక్షులు న నువాల గిరిధర్ రావు, కవులు ఉపాధ్యాయులు వడ్డికె రాజశేఖర్ రెడ్డి, బొమ్మ శ్రీనివాస్, వాడిష సంపత్, బండారు గంగాధర్ పాల్గొన్నారు.

# నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట ముంచిన ఈటల రాజేందర్

## - ఈటల బిసి ముసుగులో ఉన్న దొర - పాత గులాబీ తమ్ముళ్లకు ఆహ్వానం

**సూర్య, హుజురాబాద్:(**

రాజకీయ బిక్ష పెట్టిన కేసీఆర్ ను మోసం చేశాడని, తనను నమ్ముకుని వచ్చిన కార్యకర్తలను సైతం ఈటల రాజేందర్ నట్టేట ముంచాడని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణ శివారులో కేసి క్యాంపు లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈటల రాజేందర్ పెద్ద మోసగాడని, టికెట్ ఇచ్చి అన్నం పెట్టిన కేసీఆర్ ను మోసం చేసిన ఆయనకు తనను నమ్ముకొని వచ్చిన హుజురాబాద్ నియోజకవర్గ కార్యకర్తలను మోసం చేయడం పెద్ద విషయం కాదన్నారు. ఈటల రాజేందర్ ది కేసీఆర్ ను విమర్శించే స్థాయి కాదని, కేసిఆర్ పెట్టిన బిక్షతో పదవులు పొంది ఇప్పుడు కేసీఆర్ ని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. ఈటలకు రాజకీయ బిక్ష పెట్టి 2 సార్లు మంత్రిగా చేసిన కేసీఆర్ ను విమర్శించడం అంటే తిన్నింటి వాసాలు లెక్కబెట్టడమే అవుతుందని అన్నారు. దేవుడు లాంటి కేసీఆర్ ను విమర్శిస్తే పుట్టగతులు ఉండవని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్నప్పుడు లేని బిసిల మీద ప్రేమ ఇప్పుడు కొత్తగా ఎలా పుట్టిందని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీలో ఉండి పార్టీకే వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి కావాలనుకున్న నీ ఆశలను బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తిప్పి కొట్టారని అన్నారు. పేద ప్రజల నెత్తుటి రక్తాన్ని పీల్చి వందల ఎకరాలు కబ్జా చేస్తే దానిని సహించని కేసిఆర్ పార్టీ నుంచి బయటకు వెళ్ళగొట్టింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. కొడుకు, బిడ్డల పేర్లు పక్కన రెడ్డి అని పెట్టుకున్న నీవు బిసి ఎలా అయితావని ఆయన ప్రశ్నించారు. కమలాపూర్ లో ఉన్న ఈటల బంధువులను ఏనాడైనా హైదరాబాద్ కు తీసుకువెళ్లి కనీసం అన్నం పెట్టావా అంటూ ధ్వజమెత్తారు. ఈటల రాజేందర్ బిసి ముసుగులో ఉన్న దొర అని అన్నారు. గుడ్లు అమ్ముకునే స్థాయి నుంచి బంగారు గుడ్లు అమ్ముకునే వరకు



ఎలా ఎదిగావని ఆయన అన్నారు. హుజురాబాద్ గడ్డ బిక్ష పెడితే షామీర్ పేట్ గడ్డ నాది అని ఎలా అంటావాని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో నాటి టిఆర్ఎస్ కార్యకర్తలను మభ్యపెట్టి తన వెంట తిప్పుకొని ఇప్పుడు షామీర్ పేట్ కి వెళ్లి వాళ్లను నట్టేట ముంచారనిఅన్నారు. ఈటల వెంట వెళ్లిన టిఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు అధైర్య పడవద్దని, టిఆర్ఎస్ తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని, ఈటలను నమ్ముకొని మోసపోయిన వారంతా తిరిగివస్తే వారికి ఎప్పుడు ఆహ్వానం పలికేందుకు హుజురాబాద్ నియోజకవర్గంలో నేను సిద్ధంగా ఉంటానని అన్నారు. ఈటల రాజేందర్ బిఆర్ఎస్ కార్యకర్తల జోలికి వచ్చి ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. ఈటల రాజేందర్ పార్టీలో చేరక ముందే మా నాన్న సాయినాథ్ రెడ్డి, కెప్టెన్ లక్ష్మీ కాంతారావు హుజురాబాద్ నియోజకవర్గం లో అన్ని స్థానాలు గెలిపించారని గుర్తు చేశారు. హుజురాబాద్ గడ్డ ఎప్పటికి కేసిఆర్ అడ్డాగానే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న గ్రామపంచాయతి, మున్సిపల్, అన్ని ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రతి పోటీలో టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి తీరుతానని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా కరీంనగర్ ఎంపి బండి సంజయ్ తో వెళితే నన్ను బిజెపిలో కలుస్తానంటూ మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. అలా అయితే ఇటీవల ఈటల రాజేందర్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో ఒక ఫంక్షన్ కు వెళ్లారని, అక్కడ దిగిన ఫోటో తన అఫీషియల్ అకౌంట్ లో పోస్ట్ చేశారని, అలా అయితే ఈటల రాజేందర్ కూడా కాంగ్రెస్ లో చేరుతున్నారా అని ఆయన ప్రశ్నించారు. బండి సంజయ్ ట్రాప్ లో పడింది నేను కాదని ఈటల రాజేందరేనని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని కొన్ని గ్రామాలకు 25 వేల చొప్పున పంపించి తన ఇంటి ముందు ధర్నా చేయాలని విజ్ఞప్తి చేసినప్పటికి పట్టుమని 200 మంది కూడా వెళ్లలేదని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ఈటల రాజేందర్ ను ఎప్పుడో మర్చిపోయిందని, ఇక హుజురాబాద్ లో ఈటల రాజేందర్ కి ఎలాంటి మద్దతు దొరకదనే విషయాన్ని మర్చిపోకూడదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన ఘాటుగా స్పందించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు రెండో విడత వెంటనే అమలు చేయాలని, సుమారు 40,000 మంది ఇంద్ర మహిళ కోసం దరఖాస్తులు పెట్టుకున్నారని, వారందరికి వెంటనే ఇందిరమ్మ ఇల్లు కూడా కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను హుజురాబాద్ లో పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు వదిలిపెట్టేదే లేదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, గందె శ్రీనివాస్, మార్కెట్ కమిటి చైర్మన్ సత్యనారాయణ రావు, ఇరుమల్ల సురేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కన్నూరి సత్యనారాయణ రావు, తక్కలపల్లి రాజేశ్వరరావు, సంగం ఐలయ్య, మాజీ కౌన్సిలర్లు రమాదేవి, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, అపరాధ ముత్యం రాజు, తొగరు సదానందం, సుశీల, అంజదుల్లా ఖాన్, పంజాల కృష్ణ, పూర్ణచందర్, ఇమ్రాన్ కమలాకర్ గౌడ్, సమ్మయ్య, రంజీత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**సూర్య కరీంనగర్**



కడపకు చెందిన ఏటూరు రాహుల్ రామిరెడ్డి ( 24) అనే యువకుడు కారు ప్రమాదంలో మృతి చెందాడు. రాహుల్ ప్రతిమ మెడికల్ కాలేజ్, నగునూర్ వద్ద నివాసం ఉండగా, కారులో తన స్నేహితులు మోపిదేవి జయంత్, వినయ్, పృద్విరాజ్‌లతో కలిసి చల్మెడ వెళ్లి తిరిగి వస్తుండగా జూబ్లీనగర్ శివారులో ఎల్లమ్మ గుడి వద్ద కారు చెట్టును ఢీకొట్టింది.కారును నడుపుతున్న మోపిదేవి జయంత్ అతివేగం,



అజాగ్రత్త కారణంగా కారును నడపడంతో నియంత్రించలేక అదుపుతప్పి ప్రమాదం చోటు చేసుకుంది.కారులో ఉన్న రాహుల్ కు తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. మిగతా స్నేహితులు గాయపడ్డారు. ఈ విషయమై రాహుల్ అక్క సుష్మిత పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి, ఘటన స్థలాన్ని పరిశీలించి, పంచనామా నిర్వహించి దర్యాప్తు కొనసాగుతున్నదని కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

## దశదిన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గాజంగి అఖిల్ నానమ్మ గాజంగి లక్ష్మి దశదిన కార్యక్రమంలో భాగంగా వారి కుటుంబసభ్యులైన గాజంగి సంపత్, వెంకటేష్, వీరాస్వామి, అఖిల్ లను రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ,రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్,బిసి ఆజాద్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, కాంగ్రెస్ నాయకులు మహాత్మ జ్యోతిబాపూలే కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, పాత్రికేయులు జూపాక శివమణి, టి ఆర్ ఎస్ నాయకులు గూట్ల మల్లికార్జున తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బుడగ జంగాల కాలనీలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బుడగ జంగాల కాలనీలో చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ వైద్యులు, సిబ్బంది ప్రజలకు బిపి, షుగర్, టిబి, హెచ్ఐవి, హెపటైటిస్ బి వంటి పరీక్షలు పూర్తిస్థాయిలో నిర్వహించారు. ఎయిడ్స్ కు సంబంధించిన పరీక్షలు నిర్వహించి పలువురికి కౌన్సిలింగ్ జరిపారు. పరీక్షలు



జరుపుకున్న పలువురికి ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుకర్, డాక్టర్ శశాంక్, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ విజయేందర్ రెడ్డి, సత్యం, ఎన్ఎంలు, ఆశలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా, పెద్దపల్లి జిల్లా బాక్సింగ్ సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ సెలక్షన్స్ ను ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం కరీంనగర్ లో ఎంపిక చేసినారు.ఇందులో ప్రతిభ చూపిన క్రీడాకారులు ఏం శ్రీ సాయి దత్తు, శశివదన్ ,మహేష్ ,టి రాహుల్, ఆర్ అఖిల్, కే రితేష్ కాకతీయ జోషిత్, భరద్వాజ్, దుర్గరాజు, అఫ్రిది సైనిక్ స్కూల్ షేక్ సయ్యద్ జమీల్ అహ్మద్, ఆది అర్ఫాన్ లక్ష్య ఇంటర్నేషనల్, బాలిక విభాగంలో జి హరిని శ్రీ మోడల్ హై స్కూల్ ఎలగందల్, ఎం నక్షత్ర పారిమిత హై స్కూల్ కరీంనగర్ ,పెద్దపల్లి నుంచి కే సూర్య ప్రతాప్ సిహెచ్ జస్వంత్ ట్రినిటీ అద్విత్ శివ ఓ సాయి విక్రమ్ ఏం కృష్ణ రేవంత్ ఏం అజయ్ కుమార్ సిహెచ్ అశ్విత్ రుక్షిత్ టి సాహిల్ తీగల రాజ్ విభాగంలో కే అక్షర డి రిషి చరణ పి వర్షిత జడ్.పి.హెచ్.ఎస్ కనపర్తి బాక్సర్లు జులై 25 26 27 షేక్పేట్ హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి బాక్సింగ్ సబ్ జూనియర్ ఛాంపియన్షిప్ కు ఎంపిక అయినారు. వీరిని కరీంనగర్ డివైస్ ఓ శ్రీనివాస్ గౌడ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి సత్యనారాయణ కొత్తకొండ సంపత్ కుమార్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ తాసిల్దారు మడిపల్లి కాలి చరణ్ ,సీనియర్ బాక్సింగ్ క్రీడాకారులు ఎంపీ ఓ ఎం ప్రవీణ్ బాక్సింగ్ జిల్లా పరిధిలో జి మురళి, రంజిత్, రాజేందర్ కోచ్ రామకృష్ణ అభినందించడం జరిగింది ఇందులో సీనియర్ బాక్సర్లు 70మంది బాక్సింగ్ క్రీడాకారులు పేరెంట్స్ పాల్గొనడం జరిగింది.

## మొక్కలు నాటిన కృషి యూత్ సభ్యులు

**సూర్య కరీంనగర్ టౌన్**



కృషి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున రేకుర్తిలోని అంబేడ్కర్ కూడలి నుండి శాతవాహన యూనివర్సిటీ రోడ్డు డివైడర్ల మధ్యలో 55 చెట్ల మొక్కలను నాటినాము, 15 చెట్ల మొక్కలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నాటినారూ.కృషి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రకృతి పచ్చదనం ఉండడం వలన కలుషితం లేకుండా స్పష్టమైన వాతావరణం అందరికీ ఆరోగ్యకరమని అన్నారు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇంటిలో కనీసం రెండు మొక్కలు అయినా నాటాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కృషి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు బండారి చంద్రయ్య దుర్గం లింగమూర్తి దుర్గం శేఖర్ బోర్లకుంట రేవంత్ బి రమేష్ జాడి అశోక్ దిలీపు బాలకృష్ణ దుర్గం సాయికుమార్ సునీల్ మరియు ప్రభుత్వ పాఠశాల టీచర్లు సుమలత, కుమారస్వామి, మొండయ్య ,మాధవి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతానందన్ స్ఫూర్తితో ఉద్యమిస్తాం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి**

**సూర్య కరీంనగర్ టౌన్**



ప్రజా ఉద్యమాల యోధుడు, కేరళ మాజీ సీఎం వి.ఎస్. అచ్యుతానందన్ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి తెలిపారు.మంగళవారం ముకుంద లాల్ మిశ్రా భవన్‌లో వి.ఎస్. చిత్రపటానికి నివాళులు అర్పించి పార్టీ జెండాను అవనతం చేశారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ, వి.ఎస్. అనేక ఉద్యమాల్లో పాలుపంచుకుని, భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో జైలు జీవితం గడిపిన యోధుడని, అవినీతి, అణచివేతలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాడిన నేతగా కొనియాడారు.పార్టీకి ఆయన మృతి తీరని లోటుగా పేర్కొంటూ, ఆయన ఆదర్శాలతో పార్టీని ముందుకు నడిపిస్తామన్నారు.కార్యక్రమంలో గిట్ల ముకుంద రెడ్డి, ఎడ్ల రమేష్, డి.నరేష్ పటేల్, కోనేటి నాగమణి, శ్రీకాంత్, పుల్లెల మల్లయ్య పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐనీ కలిసిన బీజేపీ నాయకులు

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండల బిజెపి అధ్యక్షులు తిప్పర్తి నీకేష్ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా గన్నేరువరం ఎస్ఐ బాధ్యతలు చేపట్టిన నరేందర్ రెడ్డిని గౌరవపూర్వకంగా మండల నాయకులు అందరూ కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది.ఇందులో బిజెపి నాయకులు సొల్లు అజయ్ వర్మ,ఎలేటి చంద్ర రెడ్డి, విలాసారం రామచంద్రం, పుల్లేల రాము, బండి తిరుపతి, అటీకం రామచంద్రం, అంజయ్య, అనంతరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

### కేటీఆర్ బర్త్‌డేను పురస్కరించుకొని

# తెలంగాణ కమ్యూనిటీ భవన్ నిరుపేద ప్రజలకు అంకితం

**- మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్**



సూర్య-గోదావరిఖని

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బర్త్‌డేను పురస్కరించుకొని ఏటా నిర్వహిస్తున్న 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా తన ఆధీనంలో ఉన్న శ్రీ విశ్వం కమ్యూనిటీ హాల్ ను తెలంగాణ కమ్యూనిటీ భవన్‌గా నామకరణం చేసి నిరుపేద ప్రజలకు అంకితం ఇవ్వనున్నట్లు రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని శ్రీవిశ్వం కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది ఎదురుచూసే ఒక పవిత్రమైన కార్యక్రమంగా గిఫ్ట్ ఏ స్మైల్ మారిందని అన్నారు. ఎంతోమంది నిరుపేదలకు ఇండ్లు, వారి అవసరతలు ఏంటో తెలుసుకుని వారికి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా వాటిని బహుమతులుగా ఇవ్వడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. గోదావరిఖని పట్టణంలోని నిరుపేద ప్రజలకు తమ అవసరాల నిమిత్తం చేసుకునేటువంటి శుభకార్యాలు, ఇతరత్రా కార్యక్రమాలకు కోసం కేటీఆర్ పుట్టినరోజు నుండి ప్రజలకు అందుబాటులోకి రానున్న తెలంగాణ కమ్యూనిటీ భవన్‌ను ఉచితంగా వినియోగించుకోవచ్చు అని చందర్ తెలిపారు. అంతేకాకుండా కేటీఆర్ పుట్టినరోజు నాడు బ్లడ్ డొనేషన్ క్యాంప్, వివిధ సేవా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోపు ఐలయ్య యాదవ్, మాజీ కార్పోరేటర్లు పాముకుంట్ల భాస్కర్, కల్వచర్ల కృష్ణవేణి, జనగామ కవిత సరోజిని, నాయకులు మేతుకు దేవరాజ్, బోడ్డు రవీందర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, ప్రశాంత్, చెలుకలపల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి, నారాయణదాసు మారుతి, స్టాలిన్ గౌడ్, అచ్చే వేణు, దొమ్మేటి వాసు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

సూర్య, సెంటినరీ కాలనీ



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని రామగిరి మండల ఎంపీడీవో బద్రి శైలజ రాణి అన్నారు. రామగిరి మండలంలద్నాపూర్, ఆదివారంపేట గ్రామపంచాయతీలలో తెలంగాణ హరిత సౌభాగ్యం ప్రాజెక్టు సంబంధించిన కార్బన్ క్రెడిట్ గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. వన మహోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించి మొక్కలు నాటడం జరిగింది. లద్నాపూర్ గ్రామపంచాయతీలో పనిచేసే మల్టీపర్పస్ వర్కర్లకు రైన్ కోట్‌లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీవో దేవరకొండ ఉమేష్, ఈసీ మౌనిక, గ్రామ పంచాయతీ కార్యదర్శులు సతీష్, వేణుగోపాల్, టిఏ అఖిల, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మద్దిమల్ల గ్రామంలో రాత్రివేళ దొంగతనం

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచన**

**- ఎస్సై వేముల లక్ష్మణ్**

సూర్య, వీర్నపల్లి



వీర్నపల్లి మండలంలోని మద్దిమల్ల గ్రామంలో సోమవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళల చెవి పగలగొట్టి చందనపు బ్రహ్మయ్య, చందనపు రాజేశం, ఇంటిలో దొంగతనానికి పాల్పడ్డారు. ఈ దొంగతనంలో దుండగులు రూ.30,000 నగదు, 9 గ్రాముల బంగారం, 55 గ్రాముల వెండిని అపహరించి పరారయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వేముల లక్ష్మణ్ తెలిపారు. ఈ నేపథ్యంలో వీర్నపల్లి ఎస్సై వేముల లక్ష్మణ్ గ్రామ ప్రజలకు కొన్ని సూచనలు చేశారు. ప్రజలు తమ ఇంట్లో డబ్బు లేదా విలువైన వస్తువులు ఉంచి వేరే ఊర్లకు వెళ్లే సందర్భాల్లో, స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా ఇంటి పక్క వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే ప్రతి ఇంట్లో భద్రతను దృష్టిలో పెట్టుకొని సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

సూర్య ఎలిగేడు



ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్‌కు చెందిన అనగోని సుమన్ (38) అనే వ్యక్తి మందు తాగి చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందినట్లు తనుగుల సత్యనారాయణ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గత కొన్నేళ్లుగా మద్యానికి బానిసైన సుమన్ ఈనెల 20న వనభోజనాలకు వెళతామని చెప్పాడు అనంతరం మద్యం తాగిన మత్తులో గడ్డి మందు తాగిననాని తన భార్యకు చెప్పాడు. చికిత్స కోసం వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం చనిపోయాడని మృతుని భార్య ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్)గా బి.వెంకన్న బాధ్యతల స్వీకరణ

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి కాలరీస్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్)గా బి.వెంకన్న సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 2010 భారతీయ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (ఐఆర్టీఎస్)కు చెందిన ఆయనను మూడేళ్ల పాటు సింగరేణికి డిప్యూటేషన్‌పై పంపించే ప్రతిపాదనకు క్యాబినెట్ అపాయింట్మెంట్స్ కమిటీ ఇటీవలే ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో ఆయన సింగరేణి భవన్‌లో ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్‌ను కలిశారు. ఈ సందర్భంగా సీఎండీ నేనావత్ బలరాం నాయక్ మాట్లాడుతూ..సింగరేణి సంస్థలో ప్రతి ఏటా సుమారు 700 లక్షల బొగ్గు రవాణా జరుగుతూ ఉంటుందని దీనిలో అధిక భాగం రైలు మార్గం ద్వారా పలు రాష్ట్రాల విద్యుత్ కేంద్రాలకు సరఫరా అవుతుందని, ఈ నేపథ్యంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కంపెనీ లక్ష్యాలను సాధిస్తూ సంస్థ ప్రగతిలో భాగస్వాములు కావాలన్నారు. సింగ రేణి సంస్థలో పని చేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని, నిర్దిష్ట లక్ష్యాల మేరకు బొగ్గు రవాణా జరపడంలో శక్తి మేర కృషి చేస్తానని బి.వెంకన్న తెలియజేశారు.

## తెలంగాణ ఉద్యమకారుల ముందస్తు అరెస్టు

సూర్య, సెంటినరీ కాలనీ



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని హైదరాబాద్ చలో గన్ పార్క్ కార్యక్రమానికి వెళ్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులను రామగిరి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టియుఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి కదారి కళాధర్ రెడ్డి, ఉత్తర తెలంగాణ బత్తుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-2 క్వార్టర్ కౌన్సలింగ్

సూర్య, సెంటినరీ కాలనీ



ఆర్జీ-2 డివిజన్ పరిధిలోని 8వ కాలనీ లోని సిఇఆర్ క్లబ్ నందు ఇంత వరకు క్వార్టర్ లేని ఆర్జీ-3, ఏపీఏ ఉద్యోగులకు మరియు చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో 972 క్వార్టర్లకు గాను 113 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సిలింగ్ కి 54 మంది హాజరైనారు. అందులో 33 మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అఫిషియేటింగ్ ఎస్ఓటు జీఎం ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి అరవింద్ రావు, సివిల్ ఇఇ ప్రతాపగిరి రాజు, సీనియర్ పర్సనల్ అధికారి సధన్, సంక్షేమాధికారి అజీజ్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, క్వార్టర్ సెక్షన్ ఇంచార్జ్ క్లర్క్ మమత, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, జ్యోతి పాల్గొన్నారు.

## బనకచర్ల పై విద్యార్థులకు అవగాహన

సూర్య- సుల్తానాబాద్



బనక చర్ల ప్రాజెక్టు పేరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చేస్తున్న జలదోపిడీకి అరికట్టాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రాజోజుల శివ ఆధ్వర్యంలో పట్టణంలోని సాధన, శ్రీవాణి డిగ్రీ కళాశాల విద్యార్థులకు కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. గోదావరి జలాలపై ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీని అరికట్టాలని తెలుపుతూ విద్యార్థులు గ్రామాల్లో ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్ర దేవేందర్ రెడ్డి,జిల్లా నాయకులు ఉప్పు శివకుమార్, గాజుల అరుణ్‌తో పాటు పోసాని సాయి, రామకృష్ణ, సాయి, కుమార్ పాల్గొన్నారు.

## మెడికల్ కార్డు పునరుద్ధరణకు అవకాశం

సూర్య, సెంటినరీ కాలనీ




సింగరేణి విశ్రాంత కార్మికులు, వారి భార్యలు మెడికల్ కార్డు పునరుద్ధరణ చేయించుకునేందుకు అవకాశం కల్పి స్తున్నట్లు పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాం సుందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ఏడాది నవంబరులో ఉద్యోగులు లైవ్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉండగా ఏరియాలోని 725 మంది అందజేయ లేదన్నారు. కార్డు రెన్యువల్ చేయించు కోకపోతే వైద్య సేవలు పొందేందుకు ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు. సంబంధిత ధ్రువపత్రాలను ఆన్ లైన్‌లో సమర్పించి కార్డు పునరుద్ధరణ చేయించుకోవాలని సూచించారు.

## పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి సంక్షేమ పథకాలను అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

సూర్య మేడిపల్లి



మేడిపల్లి మండలంలోని పోరుమల్ల, కట్లకుంట, వల్లంపల్లి, మాచాపూర్, గ్రామాలలో 60 లక్షల రూపాయలతో నూతన అంగన్వాడి భవనాలకు మంగళవారం రోజు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శంకుస్థాపనలు చేశారు. మాచాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. మేడిపల్లి మోడల్ స్కూల్ లో 10 లక్షల రూపాయలతో నిర్మించిన కిచెన్ షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మేడిపల్లి మండలంలో ని గ్రామాలను అనేక అంగన్వాడి భవనాలను మంజూరు చేశామన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలని, పౌష్టిక ఆహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందిస్తూ రాష్ట్రంలోని అన్ని గురుకులాలలో ఒకే మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నామని అన్నారు. మేడిపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అయోధ్య, పోరుమల్ల గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణం చేపడతానని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా రోడ్డు మంజూరు చేయడం జరిగిందని, అట్టి రోడ్డు పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్, మాదం వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# నగర బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని నగర బిఆర్ఎస్ పార్టీఅధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు.మంగళ వారం వినోద్ కుమార్ జన్మదినం సందర్భంగా నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో నగరంలోని తెలంగాణ చౌక్ లో సంబరాలు నిర్వహించారు. భారి కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. బాటసారులకు మిఠాయిల తో పాటు పూల పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చల్ల హరిశంకర్ మాట్లాడుతూ. .కరీంనగర్ పట్టణం స్మార్ట్ సిటీ జాబితాలో లేకున్నా కేంద్ర ప్రభుత్వంతో పోరాడి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి స్మార్ట్ సిటీ సాధించారని.. తద్వారా తెలంగాణ




రాష్ట్రంలో హైదరాబాద్ నగరానికి ధీటుగా కరీంనగర్ ను మాజీ మంత్రి గంగుల కమలాకర్ తో కలసి నగరాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. 2014వ సంవత్సరానికి ముందు కరీంనగర్ను గ్రామంగా ఉండేదని.. 2014 వ సంవత్సరంలో ఎంపీగా వినోద్ కుమార్ గెలవగానే స్మార్ట్ సిటీ సాధించి నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని అన్నారు. వారు ఎంపీగా ఓడిపోయినా కూడా.. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలతో మమేకమవుతూ.. కార్యకర్తలకు అండగా ఉంటున్నారని తెలిపారు . ఈ కార్యక్రమం లో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ గారు కొత్తపెల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రుద్రరాజు, బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు దిండిగాల మహేష్ ,కంసాల శ్రీనివాస్, గందె మాధవి - మహేష్, గుగ్గిళ్ళ జయశ్రీ- శ్రీనివాస్ నందెల్లి రమాదేవి ,కుర్ర తిరుపతి, దుర్శేడ్ మాజీ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు,మరియు బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి , బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు డివిజన్ ఇన్చార్జులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు బిఆర్ఎస్ మహిళా నాయకురాలు,కార్యకర్తలుజి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ మాజీ ఎంపీ తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదినం సందర్భంగా సందర్భంగా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి బయట కూరగాయలు అమ్మే వారికి అల్పాహార వితరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ నగరానికి స్మార్ట్ సిటీ ని అందించిన స్మార్ట్ సిటీ ప్రధాత ఎంపీగా కరీంనగర్ కి అనేక కేంద్ర ప్రభుత్వ పథకాలను కరీంనగర్కి అందించిన మహామేధావి వినోద్ కుమార్ వారు రాబోవు రోజుల్లో ఇంకా అత్యున్నత పదవులను అధిరోహించాలని రాబోవు కరీంనగర్ ఎంపీ ఎన్నికలలో కరీం నగర్ ఎంపీ గా గెలిపించుకుని మళ్లీ కరీంనగర్ ని అభివృద్ధి పథంలో ముందుంచేలా అందరు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ బీఆర్ఎస్వీ ఇంచార్జ్ చుక్కా శ్రీనివాస్ , నగర బీఆర్ ఎస్వీ అధ్యక్షులు బొంకూరి మోహన్ , వెంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు పబ్బతి శ్రీనివాస్ రెడ్డి ,గ్రంథాలయ మాజీ డైరెక్టర్ మల్లెంకి శ్రీనివాస్ , దూలం సంపత్ గౌడ్, నారదాసు వసంతరావు, ఆరే రవి గౌడ్ , వడ్లకొండ పరుశరామ్ , అంజి , సతీష్ , మహేష్ , శ్రవణ్ రెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణ నీటి హక్కులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**సూర్య కరీంనగర్**



బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కరీంనగర్లోని వివిధ ప్రైవేట్ కళాశాల ల్లో "నీళ్లు-నిధులు-నియామకాలు" అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ చేసి, తెలంగాణ నీటి వనరులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న జలదోపిడిని, బనకచర్ల ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి కలుగుతున్న నష్టాన్ని వివరించారు.రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లే కుట్రలపై విద్యార్థులు "మేము సైతం సిద్ధం" అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, శాతవాహన యూనివర్సిటీ బీఆర్ఎస్వీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ పాల్గొని, ఈ అన్యాయాన్ని తిప్పికొట్టేందుకు యువత ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు బొంకూరి మోహన్, నాయిని అన్వేష్, బద్దం ప్రవీణ్ రెడ్డి, బోడ ఆంజనేయులు, పరశు రాములు, శివ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీ జన్మదిన వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్ పుట్టిన రోజు సంద ర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రావుల రమేష్, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు, ఉల్లెంగల ఏకానందం రాష్ట్ర నాయకులు, బిఆర్ఎస్ నాయకులు ఎడ్ల అంజిరెడ్డి మతంగి లక్ష్మణ్, అక్బర్,జక్కని రవీందర్,ఆడెపెల్లి సత్యం,ఎల్ల బుచ్చిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## మహిళలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి

**- ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు నేతలు**

**సూర్య కరీంనగర్**



మహిళల హక్కుల కోసం భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) బలోపేతం అవసరమని, అన్ని రంగాల్లో మహిళలకు కేటాయించిన రిజర్వేషన్లు పూర్తిగా అమలు చేయాలని జిల్లా అధ్యక్షులు కిన్నెర మల్లవ్వ, ప్రధాన కార్యదర్శి గరిగె శారద డిమాండ్ చేశారు.బద్దం ఎల్లారెడ్డి భవన్లో మంగళవారం జరిగిన నగర మహిళా సమాఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివక్ష, దాడులు, అణచివేతలపై పోరాటం కొనసాగుతుందని, రానున్న రోజుల్లో మహిళలే కీలక పాత్ర పోషించనున్నారని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో బీర్ల పద్మ, కొట్టే అంజలి, కదారి కావ్య, శ్రీగుణ, మల్లీశ్వరి, బి.అర్చన, టి.రేవతిపాల్గొన్నారు.

## బీజేపీ మండల కార్యకర్తల సమావేశం

**సూర్య గన్నేరువరం**



త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయమే ఎజెండాగా భారతీయ జనతా పార్టీ గన్నేరువరం మండల మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు ఈనెల 24 రోజున మండల కేంద్రంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల మండల కార్యాశాల సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి బిజెపి నుండి సర్పంచ్ ఎంపీటీసీ మరియు జెడ్పిటిసి పోటీ చేసే ఆశావాహులు నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ ఎలేటి చంద్రారెడ్డి విలాసారం రామ చంద్రం పుల్లేల రాము బండి తిరుపతి అటికం రామచంద్రం అంజయ్య అనంతరెడ్డి మద్దూరి మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

## వరద కాలువలో నీళ్లు నింపాలని రైతుల ధర్నా

**సూర్య కథలాపూర్**



మండల కేంద్రంలో మంగళ వారం రెట్మతులు వరద కాలువలో నీళ్లు నింపాలని కోరుట్ల - వేములవాడ రహదారి పై ధర్నా నిర్వహించారు.వర్షాలు లేక రెట్కతు లు పంటల వేసుకొనే పరిస్థితి లేదని కాళేశ్వరం నీటితో వరద కాలువలో నీళ్లు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వానికివ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాదాపు గంట సేపు ఆందోళన చేయడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న తహసీల్దారు వినోద్ కుమార్,సిఐ సురేష్ బాబు, ఎస్సై నవీన్ కుమార్ లు రైతులతో మాట్లాడి ధర్నాను విరమింపజేశారు.ఈ ధర్నా కు బి ఆర్ ఎస్ నాయకులు లోక బాపు రెడ్డి,నాగం భూమయ్య, వర్ధినేని నాగేశ్వర రావు, బిజెపి నాయకులు కంటే సత్య నారాయణ,నారెడ్ల రవి తదితరులు మద్దతు తెలిపి ధర్నలో పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో 2025-26 విద్యా సంవత్సరానికి, ఖాళీ పోస్టులను గెస్ట్ లెక్చరర్లచే భర్తీ చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సి పల్ ప్రొఫెసర్. డి. వరలక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలు గు, ఇంగ్లీష్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్స్, వృక్షశాస్త్రం, జంతు శాస్త్రం,మైక్రో బయాలజీ, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్ సబ్జెక్టులో ఖాళీలు ఉన్న ట్లు తెలిపారు. సంబంధిత పేజీలో 55 శాతం,ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 50% మార్కులు ఉండాలన్నారు. పీహెచ్డీ,నెట్, సెట్ అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు దర ఖాస్తులను తేదీ 25/07/2025 సాయంత్రం ఐదు గంటల వరకు కళాశాల కార్యాలయంలో సమ ర్పించి, తేదీ 26/07/2025 నివారం రోజున ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీతో అభివృద్ధి సాధ్యం

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య మల్యాల**



కాంగ్రెస్ పార్టీతో అభివృద్ధి సాధ్యమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు మంగళవారం మండలంలోని మద్దుట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బోయిన్ పల్లి అరుణ్ రావు మద్దుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ గౌడ్ సత్యం రావు తో పాటు 30 మంది ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి మల్యాల సింగల్ విండో చైర్మన్ ముత్యాల రామ్ లింగారెడ్డి కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి వెల్మ లక్ష్మారెడ్డి నేరెళ్ల సతీష్ రెడ్డి సులుగొండ సురేష్ మిట్టి శ్రీనివాస్ శరత్ భూమన్న నరేష్ పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి రూరల్**

2025-2026 విద్యా సంవత్సరమునకు గాను పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్దపల్లి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోదావరిఖని లలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీ కొరకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఐడీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. లక్ష్మీ నర్సయ్య మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్దపల్లిలో చరిత్ర , కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ లలో రెండు ఖాళీలకు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో బాటని, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్, ఇంగ్లీష్, గణితం, ఫిజిక్స్, పొలిటికల్ సైన్స్, తెలుగు, జువాలజీ సబ్జెక్టులలో మొత్తం 8 ఖాళీలు , ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోదావరిఖనిలో కెమిస్ట్రీలో 1, కామర్స్ లో 2, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ లో 2, గణితంలో 1, పొలిటికల్ సైన్స్ లో 1, తెలుగులో 2 మొత్తం 9 ఖాళీలను భర్తీ చేసేందుకై దరఖాస్తులను ఆహ్వానించడం జరిగింది. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆయా కళాశాలల ప్రిన్సిపల్ లకు జూలై 24వ తేదీ వరకు అందజేయవలసి ఉంటుందని ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మూడు కళాశాలకు సంబంధించిన అర్హులైన అభ్యర్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్దపల్లిలో జూలై 25న ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుంది. దరఖాస్తు చేసిన అభ్యర్థులు జూలై 25 రోజున ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూకు హాజరు కావలసిందిగా తెలిపారు. అభ్యర్థులు వారి సబ్జెక్టులలో పీజీ స్థాయిలో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. నెట్, సెట్ , పీహెచ్డీ వంటి అదనపు విద్యార్హతలు ,బోధనలో అనుభవం ఆధారంగా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. ఇంటర్వ్యూకు హాజరయ్యేవారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావలసిందిగా కోరారు.

## 25న ఉచిత మెగా వైద్య శిబిరం

**సూర్య కరీంనగర్**

వైశ్య సేవ కేంద్రం ఆధ్వర్యంలో కరీంనగర్ వైశ్య సంఘాల సహకారంతో ఈనెల 25న ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు కరీంనగర్లోని వైశ్యభవన్లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం ఆర్గనైజర్ పల్లెర్ల శ్రీనివాస్, సేవ కేంద్రం అధ్యక్షులు చిదుర సురేష్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో రోబోటిక్ కీలు మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు డా. అఖిల్ దాడి, రోబోటిక్ కీలు మార్పిడి, ట్రామా నిపుణులు డా. అభిషేక్ బార్ట్, డా, రాకేష్ కొమురవెల్లి సేవలందిస్తారని మోకాలి నొప్పి, తుంటి నొప్పి, ఇతర ఎముకల, కీళ్ళ సమస్యలు, నరాల సమస్యలు ఉన్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.